


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 51 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 29 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

### కూటమి నేతలకు

# అసలు పరీక్ష !



**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్య నేతలు తమ నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మరో రోజులో నామినేషన్ల ఘట్టం ముగియనుంది. రెండు కూటముల నుంచి ఇంకా అభ్యర్ధులను ఖరారు చేయాల్సి ఉంది. ముఖ్యమంత్రి షిండే తన నామినేషన్ దాఖలు చేసారు. అభ్యర్థుల ఖరారు ఈ రాత్రి లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అయితే,సీట్లు దక్కని వారు రెబల్స్ గా బరిలోకి దిగే అవకాశం ఉండటం ఇప్పుడు రెండు కూటమి ల్లోనూ ముఖ్య నేతల సమర్తకు పరీక్షగా మారుతోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో రేపటితో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. సీఎం షిండే, ఉప ముఖ్యమంత్రి పధ్నవీస్ సహా రెండు కూటముల నుంచి ముఖ్య నేతలు పలువురు ఈ రోజు నామినేషన్లు దాఖలు చేసారు. మంగళవారం తో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. రెండు కూటము ల నుంచి ఇంకా పలు నియోజకవర్గాలకు అభ్యర్ధులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ సారి మహారాష్ట్ర ఎన్నికలు బీజేపీ - కాంగ్రెస్ కూటములకు ప్రతిష్ఠాత్మకంగా **మిగతా 2లో..**

### ఢిల్లీ కేంద్రంగా

# ఉక్కిరి బిక్కిరి !



## జగన్ ఆర్థిక మూలాలపై గురి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో జగన్ లక్ష్యంగా రాజకీయం పదునెక్కింది. ఎన్నికల్లో ఓడిన తరువాత జగన్ అన్ని వైపుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఓడిపోయిన సమయం లోనే జగన్ ను ఉక్కిరి బిక్కిరి చేయటం ద్వారా పై చేయి సాధించాలని చంద్రబాబు భావిస్తున్నారు. షర్మిల వివాదం పీక్ కు చేరింది. అటు జగన్ కంపెనీల భూముల వ్యవహారం మరో సారి తెర మీదకు వచ్చింది. సొంత పార్టీ సీనియర్లు పార్టీ వీడుతున్నారు. అయితే, అక్కడే అసలు ట్విస్ట్ ఉంది. జగన్ ఏం చేయబోతున్నారు. జగన్ రాజకీయంగా మరో సారి ముప్పేట దాడి ఫేస్ చేస్తున్నారు. 2012 లో కాంగ్రెస్ వీడి వైసీపీ ఏర్పాటు..కేసుల్లో జైలు శిక్ష సమయంలో ఎదుర్కొన్న పరిస్థితులు తిరిగి జగన్ రాజకీయ జీవితంలో రిపీట్ అవుతున్నాయి. షర్మిల తాజాగా జగన్ షేర్లు అమ్మటం ద్వారా బెయిల్ రద్దుకు కుట్ర చేసారనేది వైసీపీ ఆరోపణ. దీన్ని **మిగతా 2లో..**

# అంతొద్దు.. ఇది చాలు !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**



షర్మిల వైఎస్ కుమార్తె. మాజీ సీఎం జగన్ కి సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్నా ఆమె మీద పార్టీ ముద్ర కంటే వైఎస్సార్ కుటుంబ ముద్రనే ఎక్కువ. అందుకే ఆమెకు అంత గుర్తింపు. దాంతోనే ఆమె తన రాజకీయ దూకుడుని కొనసాగిస్తున్నారు. ఆమె ఏపీ రాజకీయాల్లో ఎంటర్ అయి మరో రెండు నెలలలో ఏడాది పూర్తి అవుతుంది. ఈ పది నెలల కాలంలో ఆమె అన్న వైఎస్ జగన్ కి ఎదురు నిలిచి ఆయన రాజకీయ జీవితాన్ని తారు మారు చేయడంలో శతధా ప్రయత్నించారు, అందులో చాలా వరకూ విజయం సాధించారు. జగన్ ని మాజీ సీఎం గా చేసిన షర్మిల వైసీపీ విపక్షంలోకి వచ్చినా కూడా అదే పంథాను అనుసరిస్తున్నారు. అధికార టీడీపీ కూటమి మీద విమర్శలు చేయాల్సి వస్తే తమలపాకుతో అలా సన్నగా కొడుతూ జగన్ మీద మాత్రం తలుపు చెక్కతోనే కొడుతున్నారు. ఆ విధంగా ఆమె తన స్టాండ్ ఏంటో చెప్పేశారు. అయితే వైసీపీ కూడా తెలిసో తెలియకుండానే షర్మిల ట్రాప్ లోకి పడిపోయింది. పార్టీ మొత్తం ఆమె మీద మాటల దాడి చేయడం ద్వారా ఆమె ప్రాధాన్యతను రాజకీయంగా పెంచేస్తున్నారు అన్న భావన ఉంది. అదే **మిగతా 2లో..**



### ఏపీలో ఉచిత గ్యాస్ సిలండర్లపై

# గుడ్ న్యూస్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో ఈ ఏడాది దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అమలుకు సిద్ధమైన కూటమి సర్కార్ ఇవాళ దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలుకు వీలుగా నిధులు విడుదల చేసేందుకు పాలనా పరమైన అనుమతి ఇ[illegible]యం తీసుకుంది. దీంతో ఈ నెల 31న దీపావళి సందర్భంగా ఈ పథకం అమలుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగి పోయినట్లయింది. సీఎం చంద్రబాబు దీపావళి సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించను న్నారు. ఏపీలో ఉచిత **మిగతా 2లో..**

### ఏపీలో బీజేపీ కొత్త గేమ్

# టార్గెట్ ఫిక్స్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మూడు పార్టీలు ప్రభుత్వం నడుపుతు న్నాయి. అటు కేంద్రం ఇటు **మిగతా 2లో..**

### ముమ్మాటికీ

# ఇది హత్యే



**రావులపాలెం, విశ్వంవాయిస్ న్యూస్ :**

చెముడులంక గ్రామం శ్రీ షిర్డీ సాయి విద్యానికేతున్ స్కూల్ లో 10వ తరగతి చదువున్న చెక్కపల్లి వెన్నెల అనే విద్యార్థిని దసరా సెలవులు ఇవ్వలేదని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన కారణం గా స్కూల్ యాజమాన్యం ఆ అమ్మయిని వేధించినందుకు గాను ఆ విద్యార్థిని చేసుకున్న ఆత్మహత్య ని హత్య గా పరిగణించి ఆ యాజమాన్యం పై కేసు నమోదు చేయాలని మరియు ఇది విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించి స్కూల్ లు ఎలా నడుపుతారని యిటువంటి ఆత్మహత్య లు రాష్ట్రం లో ఎక్కువ అవుతున్నాయని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లు కాలేజీ ల పై కొన్ని చట్టాలు తీస్కొని రావాలని రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్. అన్సారి కోరారు.

# ఇది వైసీపీ కాదు

## కూటమి ప్రభుత్వం జాగ్రత్త: పవన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

"ఇది వైసీపీ ప్రభుత్వం కాదు. ఎవరికి నచ్చినట్టు వారు చేయడానికి. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరించడానికి నిధులు దారి మళ్లించడానికి. ఇది కూటమి ప్రభుత్వం అన్న విషయం గుర్తు పెట్టుకోండి. ప్రతి పైసాకు.. లెక్క ఉంటుంది. ప్రతి రూపాయికీ జవాబుదారీ తనం ఉంటుంది" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. తాజాగా ఆయన పంచాయతీరాజ్ శాఖ అధికారులతో వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులపై ఆరా తీశారు. ఆయా నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారో.. పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని పవన్ సూచించారు. "అందుబాటులో అంటే.. అర్థం కాని వివరాలు, ఇంగ్లీష్‌లో ఉండడం కాదు. పదో తరగతి చదువుకున్న వారికి కూడా.. మనం ఏం చేస్తున్నామో.. చదవగానే అర్థం కావాలి. ప్రతి రూపాయికీ లెక్క చూపించాలి. ప్రతి గ్రామంలోనూ చేపట్టిన పనులు.. ఎవరు చేస్తున్నారు. ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేస్తున్నాం అనే వివరాలు స్పష్టంగా ఉండాలి" అని పవన్ ఆదేశించారు. గతంలో వైసీపీ హయాంలో కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులను దారి మళ్లించారన్న పవన్ కళ్యాణ్.. ఇప్పుడు కూటమి సర్కారుపై గ్రామీణులు చాలానే ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. వారి ఆశలు **మిగతా 2లో..**

### ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో

# పెట్టుబడులు పెట్టండి



**అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఎపి తీరప్రాంతం అనుకూలం**

**రాస్ పెరోట్ జూనియర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భేటీ**

**డల్లాస్ (యుఎస్ఏ) :** పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డల్లాస్ లో భేటీ అయ్యారు. పెరోట్ జూనియర్ రియల్ **మిగతా 2లో..**

# ఏడిదలో విషాదం

## దీపావళి మందు గుండు పేలుడు ⏩ వ్యక్తి మృతి ⏩ మరొకరి కి తీవ్ర గాయాలు



**మండపేట రూరల్ , విశ్వంవాయిస్ న్యూస్ :**

దీపావళి పండుగ ఆనందంగా జరుపుకోవాలనుకుని అందరూ కోరుకుంటారు. అజాగ్రత్తగా ఇంట్లో మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచి ఔట్లు తయారు చేస్తుండగా ప్రమాదవ శాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పేలుడు ధాటికి పెంకుటిల్లు పై కప్పు కూలిపోయింది. ఔట్లు తయారు చేస్తున్న **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## అసలు పరీక్ష !

మారాయి. రెండు కూటము ల్లోనూ కీలక నేతల స్థానాలను ఇప్పటికే దాదాపు ఖరారు చేసారు. అయితే, పార్టీల కూటమిగా ఉండటంతో సీట్ల కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది.

**పవార్ పైనే బాధ్యత :** మహారాష్ట్రలో ఆప్ ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయటం లేదు. మహా వికాస్ అఘాడీకి మద్దతు ఇస్తోంది. మహావికాస్ అఘాడిలో కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ బాల్ థాక్రే వర్గం), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ - %చీజూ% (శరద్ పవార్ వర్గం) ప్రధాన భాగస్వాములుగా ఉన్నాయి. అదే సమయంలో బలమైన ప్రాంతీలుగా ఉన్న శివసేన, ఎన్సీపీలు కూటమిలో కాంగ్రెస్ పార్టీకి పెద్దన్న పాత్ర ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. ఇక, సీట్ల సంఖ్య విషయంలోనూ మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ప్రాంతాల వారిగా కాంగ్రెస్ బలంగా ఉన్న విదర్భంలో శివసేన 16-17 సీట్లను చివరి నిమిషం వరకు ఒత్తిడి చేస్తోంది.

**తుది కసరత్తు :** కూటమిలో సీఎం అభ్యర్థిత్వం పైన అంతర్గతంగా చర్చ సాగుతోంది. కూటమిని శరద్ పవార్ సమన్వయం చేసే బాధ్యత తీసుకున్నారు. పెండింగ్ స్థానాల ఖరారు పైన ఫోకస్ చేసారు. అటు మహాయుతి కూటమిలో బీజేపీ అత్యధికంగా 121 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. శివసేన షిండే వర్గం నుంచి 45 మంది అభ్యర్థులు, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం నుంచి 49 మంది అభ్యర్థులను ప్రకటించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ సమీపించిన నేపథ్యంలో రెండు కూటములు మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి తుది జాబితాను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నాయి.

## ఉక్కిరి బిక్కిరి !

షర్మిల ఖండించారు. అయితే, వైసీపీ అనుమానిస్తున్నట్లుగా జరిగితే జగన్ కేసుల్లో కీలక మలుపు చోటు చేసుకునే అవకాశం ఉంది. నాడు సీబీఐ కేసుల్లో జగన్ 16 నెలలు జైలులో ఉన్న సమయంలో వ్యాపారం, పార్టీ, కుటుంబ పరంగా జగన్ అనేక సమస్యలు ఎదుర్కొన్నారు.

**ఏం చేయబోతున్నారు :** అయితే, అప్పటికీ .. ఇప్పటికీ ప్రధాన మార్పు ఉంది. నాడు జగన్ జైలులో ఉన్న సమయంలో తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అన్న తరపున పార్టీ కోసం రోడ్డు మీదకు వచ్చారు. ఇప్పుడు జగన్ కు ఆ ఇద్దరితోనూ వైరం పతాక స్థాయికి చేరింది. ఇదే సమయంలో పార్టీ సీనియర్లు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. అటు టీడీపీ, జనసేన జగన్ పైన రాజకీయ దాడి తీవ్రతరం చేసాయి. జగన్ కంపెనీలకు చెందని భూముల పైన కూటమి ప్రభుత్వం ఫోకస్ చేసింది. అటు జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలు చేసిన కేసులు కోర్టుల్లో ఉన్నాయి. ఇదే సమయంలో జమిలి ఎన్నికల అంశం తెర మీదకు వచ్చింది. పార్టీలో పరిణామాలు శ్రేణులకు అంతు చిక్కటం లేదు.

**ఒంటరైన జగన్ :** జగన్ మాత్రం ఒంటరిగా ఫైట్ చేస్తున్నారు. గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఓటమి తరువాత జగన్ లో మార్పు వచ్చిందని భావిస్తున్న సమయంలోనే.. సమస్యలు ముప్పేట దాడి చేస్తున్నాయి. జగన్ ను ఆత్మరక్షణలో పడేయటమే చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. జగన్ కు ఢిల్లీలో ఏ స్థాయిలో మద్దతు ఉందనేది అంతు చిక్కని అంశం. పార్టీలో తొలి నుంచి ఉన్న నేతలు జగన్ కు అండగా నిలుస్తున్నారు. అయితే, పార్టీ తిరిగి బలోపేతం చేయాల్సిన సమయంలో జగన్ ఎదుర్కొంటున్న పరిస్థితులు పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు. దీంతో..నాడు ఇదే రకమైన పరిస్థితిని ఒంటరిగానే ఎదుర్కొని.. పాదయాత్ర ద్వారా అధికారంలోకి వచ్చిన జగన్ .. ఇప్పుడు ఈ పరిస్థితుల్లో ఏం చేయబోతున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తిని పెంచుతోంది.

## అంతొద్దు.. ఇది చాలు !

టైంలో షర్మిల అంటే వైసీపీకి హడల్ అన్న భావాన్ని వారు చెప్పకనే చెప్పుకుంటున్నారు అని కూడా అంటున్నారు. ఇటీవల ఆస్తుల వివాదంలో అయితే మొత్తానికి మొత్తం వైసీపీ నేతలు అంతా షర్మిల మీద విమర్శలతో విరుచుకుపడ్డారు. ఆ విధంగా చూస్తే వైసీపీకి రాజకీయ ప్రత్యర్థి కూటమి సర్కార్ నా లేక షర్మిలా అన్నది అర్థం కాని పరిస్థితి. %ూశ్రీంశీ =ముఎ% - ఈ ఇన్ ఫ్లుయెన్సర్ కి ఇదేమి పైత్యం... గట్టిగా తగులుకున్న నెటిజన్లు! ఇక ఎటూ రాజకీయంగా ప్రాధాన్యత ఈ విధంగా దక్కుతున్న నేపథ్యంలో షర్మిల సైతం ఎందుకు ఊరుకుంటారు, ప్రతీ విమర్శకూ తనదైన బదులిస్తూ మరింతగా వైసీపీని ముగ్గులోకి లాగేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ వర్సెస్ షర్మిలగా వార్ నడుస్తూ ఏపీలో టీడీపీ కూటమిని ప్రజల సమస్యలను వైసీపీ మరచిపోయే పరిస్థితి వచ్చింది. ఇక ఆస్తుల విషయం అన్నది పూర్తిగా సొంతమైనది. అది న్యాయ స్థానాలలో తేలాల్సినది. దానిని తెచ్చి షర్మిల రచ్చ చేసినా వైసీపీ కొంత సంయమనం పాటించి ఊరుకోవాల్సింది అని అంటున్నారు. అలా కాకుండా వైసీపీ షర్మిల మీద విమర్శల బాణాలు సంధించడం ద్వారా మరింతగా ఆస్తుల ఇష్యూని తనకు తెలియకుండానే జనంలోకి పంపినట్లు అయింది %ూశ్రీంశీ =ముఎ% - "విజయమ్మ.. సుబ్బారెడ్డి.. బాలినేని అందుకు సరిపోతారా?"... నాని కీలక ప్రశ్న! ఈ క్రమంలో ఎవరికి తోచిన విధంగా వారు ఈ అన్నా చెల్లెళ్ల తగాదాలో తీర్పు చెబుతున్నారు ఇలా సాగుతున్న రాజకీయం నుంచి ఇపుడు వైసీపీ అధినాయకత్వం కాస్తా లేటుగా అయినా బయటకు వచ్చింది అని అంటున్నారు. షర్మిల ఆస్తుల విషయంలో జగన్ ని దోషిగా చూపించాలని చూసింది. దానికి వైసీపీ రియాక్ట్ అయి కౌంటర్ ఇచ్చేసింది. అన్నీ జనంలోనే ఉన్నాయి. కాబట్టి వారే ఇక ఆలోచించుకుంటారు అన్నట్లుగా హై కమాండ్ వైఖరి ఉంది అని అంటున్నారు. ఇక మీదట షర్మిల ఊసు ఎత్తకుండా టీడీపీ కూటమి పాలన మీదనే ఫోకస్ పెట్టి తప్పులను ఎత్తి చూపుతూ ప్రజల పక్షం గా ఉండాలని వైసీపీ భావిస్తోంది. షర్మిల విమర్శలు మరిన్ని చేసినా వాటిని పట్టించుకోకుండా లైట్ తీసుకోవాలని కూడా డిసైడ్ అయినట్లుగా చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే టీడీపీ కూటమి డైవర్షన్ పాలిటిక్స్ లో ఇదొక భాగమని ఆలస్యంగా వైసీపీ గుర్తించిందని అందుకే షర్మిలతో వార్ ఎపిసోడ్ ని అంతొద్దు ఇక చాలు అన్నట్లుగా ఫుల్ స్టాప్ పెట్టేయడానికే నిర్ణయించిందని అంటున్నారు. మరి షర్మిల ఇంతకు ఇంత అన్నట్లుగా రెట్టించి మాట్లాడితే వైసీపీ ఏమి చేస్తుంది అన్నది ఒక ప్రశ్న. అయితే వైసీపీ తనదైన వివేచనతోనే ఈ ఇష్యూని డైల్యూట్ చేస్తూ రాజకీయంగా కూటమితోనే తలపడేందుకు సిద్ధపడాలని చూస్తోంది అని అంటున్నారు. సో అదన్న మాట మ్యాటర్.

## గుడ్ న్యూస్ !

సిలెండర్ల పథకం అమలుకు ఏటా రూ.2684.75 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో తొలి విడతలో రూ.894.92 కోట్లు విడుదల చేసేందుకు వీలుగా పాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఇప్పటికే ఈ పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం విడుదల చేసింది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 31న సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ప్రారంభించగానే.. తొలి సిలెండర్ ఇళ్లకు డెలివరీ ప్రారంభం అవుతుంది. వీటికి బుకింగ్స్ రేపటి నుంచే ప్రారంభమవుతాయి. సిలెండర్ బుక్ చేసుకోగానే వినియోగదారులకు ఎస్ఎమ్ఎస్ వస్తుంది. తర్వాత ఆన్ లైన్ లో గ్యాస్ సిలెండర్ ధర రూ.876 చెల్లించాలి. ఇందులో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25 పోను రూ.851 పూర్తి రాయితీ ఇస్తారు. ఇలా ఏడాదికి 3 సిలెండర్ల వరకూ బుక్ చేసుకోవచ్చు.

## టార్గెట్ ఫిక్స్!

రాష్ట్రంలోనూ మూడు పార్టీలు అధికారంలో భాగస్వాములుగా ఉన్నాయి. మూడు పార్టీలు కలిసి ఉంటూనే ఎవరికి వారు తమ పార్టీ బలం పెంచుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఇదే సమయంలో ఏపీలో బీజేపీ భవిష్యత్ ప్రణాళికలు.. కేంద్ర సహకారం ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆసక్తి కర విశ్లేషణ చేసారు. రాష్ట్రంలో కొత్త లెక్కలు ఏపీలో బలోపేతం కావాలని బీజేపీ భావిస్తోంది. ప్రస్తుతం పొత్తులతో ముందు సాగుతున్నా రానున్న రోజుల్లో బలోపేతం కు ఇదే సరైన సమయంగా భావిస్తోంది. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం పైన పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పార్టీ నేతలకు ఢిల్లీ నాయకత్వం దిశా నిర్దేశం చేసింది. ఈ నాలుగు నెలల కాలంలో కేంద్రం ఏపీ కోసం తీసుకున్న నిర్ణయాలపైన ప్రత్యేకంగా మార్గ నిర్దేశం చేస్తున్నారు. ఇటు పురందేశ్వరి సైతం కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీ అన్ని రాజకీయ పార్టీలకంటే భిన్నమైనదని చెప్పుకొచ్చారు. గతంలో 11కోట్ల సభ్యత్వాన్ని ఆరునెలలో చేసామని, ఇప్పుడు 45 రోజుల్లో 22 లక్షల సభ్యత్వాన్ని నమోదు చేసామని పురందేశ్వరి తెలిపారు. "బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థుల ఖరారు, ఎవరెక్కడ – "ఫలితం" దక్కేదెవరికి..!!" ఏపీలో బలోపేతం ఏపీలో రానున్న రోజుల్లో బీజేపీ ఒక బలమైన రాజకీయ పార్టీగా నిలబెట్టేందుకు పని చేస్తున్నామని పురందేశ్వరి వెల్లడించారు. ఏపీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తాజాగా కేంద్రం అమరావతి కనెక్టివిటీ కొరకు రైల్వే నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. కాగా రోడ్ల నిర్మాణం కోసం కేంద్రం సహకారం అందిస్తుందని, 12,500 కోట్ల రూపాయలు పోలవరం పూర్తి చేయటానికి నిధులు కేటాయిస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. 900 కోట్ల పై చిలుకు దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎన్డీయే ఉండాలని, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఉండాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. కేంద్ర సాయం రూ. 2,245 కోట్ల నిధులతో ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 57 కిలోమీటర్లు మేరకు అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్‌ను కేంద్రం మంజూరు చేసిన అంశాన్ని ప్రకటించటం సంతోషంగా వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహద పడుతుందన్నారు. అమరావతినే రాజధాని అని మొదటి నుంచీ బీజేపీ చెబుతోందని, కేంద్రం కూడా అమరావతి రాజధాని అని మొదటి నుండి ప్రతిపాదిస్తూనే వస్తోందని పురందేశ్వరి అన్నారు. రాజధాని కోసం ప్రత్యేక నిధులు ప్రపంచ బ్యాంకుల నుంచి ఇప్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సింహ భాగం కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.

## ఇది వైసీపీ కాదు

వమ్ముకావడానికి వీల్లేదని.. ప్రతి రూపాయినీ వారికి చెప్పాలని అన్నారు. కేంద్రం నుంచి వస్తున్న ప్రతిరూపాయీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బదలాయించాలన్నారు. అదేవిధంగా అధికారులు జవాబు దారీ తనంతో వ్యవహరించాలని సూచించారు. ఇక, పల్లె -పండుగ, పంచాయతీ వారోత్సవాల్లో అనుమతించిన రహదారుల నిర్మాణం, మంచినీటి పైపు లైన్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ పనులు అత్యంత నాణ్యంగా ఉండాలని.. సొంత ఇంటికి ఎలా అయితే.. శ్రద్ధతో పనులు చేయించుకుంటారో.. అలానే ఈ పనులు కూడా ఉండాలని అధికారులకు హితవు పలికారు. ముఖ్యంగా ఇది వైసీపీ ప్రభుత్వం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పదే పదే చెప్పడం గమనార్హం.

## పెట్టుబడులు పెట్టండి

ఎస్టేట్, టెక్నాలజీ, డాటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో విభిన్న పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో ఆయన అగ్రగామిగా ఉన్నారు. అలయన్స్ టెక్సాస్‌తో సహా యునైటెడ్ స్టేట్స్‌లోని కొన్ని విజయవంతమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పెరోట్ కీలక భూమిక వహించారు. 27,000 ఎకరాల మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేయడంలో రాస్ పెరోట్ జూనియర్ విశేషమైన గుర్తింపు పొందారు. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్ ఏవియేషన్ రంగాల్లో పెరోట్ రూపొందించిన వెంచర్లు అమెరికాలో బిలియన్ల మేర ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపాయి. తన ప్రాజెక్ట్‌లలో అధునాతన సాంకేతికతలు, అంతరిక్ష ఆవిష్కరణలతో పెరోట్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్ %ం% పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో మీ వినూత్న విధానాలు మా రాష్ట్ర ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి తోడ్పడతాయి. మీ దార్శనిక ప్రాజెక్టులైన అలయన్స్‌టెక్సాస్ వంటివి ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధి వ్యూహంతో బాగా సరిపోతాయి. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఎపిలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఎపిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించండి. విశాఖపట్నంలో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఏరోస్పేస్ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు నెరవేర్చడం, ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో మీ అనుభవం, సహకారం మాకు ఎంతగానో ఉపయోగపడతాయి. మా ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. విశాఖలో డాటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం ఉంది. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రదేశం. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, ఏరోస్పేస్‌లో గ్లోబల్ ప్లేయర్‌లను ఆకర్షించడానికి మీ వంటి అనుభవజ్ఞుల నైపుణ్యం మాకు ఉపయోగపడుతుంది. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పిపిపి ప్రాతిపదికన భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ పెరోట్ జూనియర్ ను కోరారు. మంత్రి లోకేష్ వెంట బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

## ఏడిదలో విషాదం

వ్యక్తి మృతి చెందగా అతని భార్య తీవ్ర గాయాలు పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. మండపేట రూరల్ ఎస్సై సురేష్ బాబు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మండపేట మండలం ఏడిద పంచాయతీ కార్యాలయం సమీపంలో కల్లు వెంకటకృష్ణ (30) దీపావళికి సంబంధించి ఔట్లు తయారు చేసేందుకు మందు గుండు సామాగ్రిని నిల్వ ఉంచాడు .వాటితో ఔట్లు తయారు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం అక్కడ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్క సారిగా ఔట్లు పేలాయి. పేలుడు ధాటికి వారు నివసిస్తున్న పెంకుటిల్లు పై కప్పు కుప్పకూలింది. శబ్దానికి చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులయ్యారు. ఘటనలో తీవ్ర గాయాలైన వెంకటకృష్ణను మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య కల్లు జయ శ్రీ కి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పక్క పోర్షన్ లో ఉంటున్న మృతుడి తల్లిదండ్రులు కల్లు శ్రీనివాస్ సావిత్రులకు కూడా గాయాలయ్యాయి. వారికి యింటి పై కప్పు పెంకులు గట్టిగా తగిలాయి. సమాచారం అందుకున్న రూరల్. ఎస్ ఐ సురేష్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. మండపేట అగ్ని మాపక దళ సిబ్బంది చేరుకున్నారు. దీనిపై రూరల్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనధికారికంగా ఇళ్లల్లో మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచితే ఇలా ప్రాణాలపై వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా అనధికార మందు గుండు తయారీ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# విజయ్ తొలి సభపై విమర్శల హోరు




**చెన్నై :** ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం(టివికె) పార్టీ సిద్ధాంతాలను తమ పార్టీకి నకలుగా అధికార ద్రవిడ మున్నేట్ర కళగం(డిఎంకె) అభివర్ణించగా టివికె సిద్ధాంతాలు వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న సిద్ధాంతాల కలబోతగా ప్రధాన ప్రతిపక్షం అన్నాడిఎంకె వ్యాఖ్యానించింది. కాగా విజయ్ నాయకత్వంలోని పార్టీతో చేతులు కలిపే ప్రసక్తి లేదని నామ్ తమిళర్ కట్చి(ఎన్‌టికె) స్పష్టం చేసింది. పార్టీని స్థాపించిన తర్వాత మొట్టమొదటిసారి ఆదివారం బహిరంగ సభలో ప్రసంగించిన విజయ్ ప్రధానంగా అధికార డిఎంకెని, ఆ పార్టీ నాయకత్వాన్నే లక్షంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు. విజయ్ ప్రసంగంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు సోమవారం స్పందించారు. తన పార్టీ సిద్ధాంతాలను, గవర్నర్ కార్యాలయం పట్ల తన వ్యతిరేకతను తెలియచేస్తూ విజయ్ చేసిన ప్రసంగం గురించి డిఎంకె నాయకుడు టికెఎస్ ఎళంగోవన్ స్పందిస్తూ అవన్నీ తమ సిద్ధాంతాలేనని చెప్పారు. విజయ్ తమ పార్టీ సిద్ధాంతాలనే కాపీ కొట్టారని, ఆయన చెప్పినవన్నీ తాము ఇప్పటికే పాటిస్తున్నామని, అవి తమ సిద్ధాంతాలేనని ఎలంగోవన్ చెప్పారు. ఇది ఇంకా తొలి సమావేశమేనని, వేచి చూద్దామని ఆయన చెప్పారు. ఇలాంటి పార్టీలను గతంలో చాలా చూశామని కూడా ఆయన వ్యాఖ్యానించారు. తమ పార్టీ చాలా బలమైన సిద్ధాంతాలు కలిగి ఉన్నదని, గడచిన 75 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొందని ఎళంగోవన్ చెప్పారు. ప్రజల సమస్యల కోసం పోరాడుతూ డిఎంకె నాయకులు జైళ్లకు కూడా వెళ్లారని, ఎన్నో ఎన్నికలలో ఓటమి చెందినప్పటికీ బలంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాల పునాదిపై డిఎంకె నిర్మాణం చెందగా అధికారం కోసమే విజయ్ పార్టీ పుట్టిందని ఆయన విమర్శించారు. డిఎంకె నాయకుల మాదిరిగా ప్రజల కోసం జైళ్లకు వెళ్లే పరిస్థితి టివికె నాయకులకు లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాగా..విజయ్ రాజకీయ ప్రవేశంపై అన్నాడిఎంకె అధికార ప్రతినిధి కోవై సత్యన్ స్పందిస్తూ టివికె సిద్ధాంతాలు కొత్త సీసాలో పాతసారాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. విజయ్ చాలా అంశాలను తన ప్రసంగంలో ప్రస్తావించారని, వాటిని ఎలా కార్యరూపంలో పెడతారో వేచి చూస్తామని ఆయన చెప్పారు. బిజెపి నాయకుడు హెచ్ రాజా స్పందిస్తూ టివికె పార్టీ పూర్తిగా ప్రాంతీయ పార్టీ అని, కాని బిజెపి జాతీయవాద పార్టీ అని చెప్పారు. టివికె వల్ల తమ ఓటుబ్యాంకు చెక్కుచెదరదని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ పార్టీ ద్రవిడ పార్టీల ఓట్లను చీలుస్తుందని, దీని వల్ల డిఎంకె నష్టపోయే అవకాశం ఎక్కువని ఆయన అంచనా వేశారు. టివికె ఆవిర్భావంపై విజయ్‌ను అభినందించిన బిజెపి నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలియచేశారు. డిఎంకె నాయకుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు పోటీగా టివికె ఏర్పాడినట్లు ఆమె అభిప్రాయపడ్డారు. కాగా..నామ్ తమిళర్ కట్చి నాయకుడు, తమిళ జాతీయవాది సీమాన్ స్పందిస్తూ..ఇవిఆర్, పెరియార్‌ను సమర్థిస్తున్నానని చెప్పిన విజయ్ ద్రవిడ సిద్ధాంతాలను కూడా ఆమోదించినట్లేనని అన్నారు. తాము ద్రవిడియన్ మోడల్ తీసుకువస్తామని విజయ్ చెప్పడంలో అర్థమేమిటని, ఇప్పటికే ఇదే మోడల్‌ను అధికార డిఎంకె పాటిస్తోందని సీమాన్ వ్యాఖ్యానించారు. పొత్తులను తాము ఆహ్వానిస్తున్నట్లు విజయ్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ తమకు స్పష్టమైన సిద్ధాంతాలు ఉన్నాయని, తాము ఇతరులతో చేతులు కలిపే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. పెరియార్ హేతవాదాన్ని ఆమోదిస్తామే తప్ప ఆయన నాస్తికవాదాన్ని కాదని విజయ్ చెప్పడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. నాస్తికవాదం కూడా హేతువాదంలో భాగమేనని ఆయన వివరించారు.

# అమలాపురం పురపాలక సంఘంలో షాపులు నామమాత్రపు అద్దెలు.సబ్ లీజు పై స్పందించిన ఎమ్మెల్యే



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పురపాలక సంఘానికి చెందిన షాపుల లీజును 31.5.27 వరకూ పొడిగించాలని షాపు యజమానులు కోరారు. ఈ విషయంపై సమావేశంలో చర్చ జరుగుతున్న సమయంలో అయితా బత్తుల ఆనందరావు షాపు కొలతల మేరకు ఇప్పటివరకు వారిస్తున్న అద్దె సక్రమమా. ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్నాయన్న దానిపై సమగ్ర కౌన్సిల్ సభ్యులతో చర్చ జరగాలని కోరారు. సర్కులర్ బజార్ ప్రాంతంలోని ఐ సి ఐ సి ఐ బ్యాంకుకు ఆరు షాపులను కలిపి ఒక్కొక్క షాపుకు నెలకు 6241 రూపాయికి అద్దెకిచ్చారు. అయితే బయట మార్కెట్ ప్రకారం ఎక్కువ అద్దె వచ్చే అవకాశం ఉందని కౌన్సిల్ సభ్యుడు మట్టపర్తి నాగేంద్ర సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు కల్పించుకుని ఈ అంశాన్ని వాయిదా వేయాలని సూచించారు. షాపులను కొందరు సబ్ లీజుకు ఇచ్చారని. దీనిపై ఏ చర్యలు తీసుకున్నారని మున్సిపల్ చైర్మన్ ను అడిగారు. దీంతో షాపుల అద్దె విషయంపై అంశాలన్నింటినీ వాయిదా వేశారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన అమలాపురం విద్యార్థులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్:** అక్టోబర్ 26,27 తారీకుల్లో నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి జుజుట్సు ఛాంపియన్షిప్ పోటీలలో అమలాపురం విద్యార్థి, విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పడాల అంజి తెలిపారు అండర్ 10.-23కె . జి ల ఫైటింగ్ విభాగం లో జి . వాసవిక్ కృష్ణ సాయి అండర్ 10.-37కె . జి.నివాజ విభాగంలో ఎన్. సాకేత్ నందన్, బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు అండర్10 ,-32కె . జి.ఫైటింగ్ విభాగంలో పి. ధన్య శ్రీ, అండర్ 10,- 38కె . జి .ఫైటింగ్ విభాగంలో ఎస్. వర్షిత్ జై సూర్య ,అండర్10 ,-30కె. జి. ఫైటింగ్ విభాగంలో వి. ఎడ్విన్ జోష్ రజిత పథకాలు కైవసం చేసుకున్నారు. అండర్ 12,-34కె .జి ఫైటింగ్ విభాగంలో వి. గురు చరన్, అండర్ 12 , 37కె . జి విభాగంలో జి. తనీష్ నాయుడు బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు అండర్ 14 ,-60కె.జి ఎన్. వెంకట కరుణ షణ్ముఖ, అండర్ 14,-43కె . జి నివాజ విభాగంలో ఎ.రవి శంకరి బంగారు పతకాన్ని కైవసం. చేసుకున్నారు అండర్ 16, 52కె . జి .ఫైటింగ్ విభాగంలో బి. సౌమ్య రాణి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీలు రిఫరీ గా ఎ. నాగ దుర్గారావు వ్యవహరించాడు వీరందరూ డిసెంబర్ నెల ఉత్తరాఖండ్లో జరిగే జాతీయ స్థాయి పోటీలు సెలెక్ట్ అయ్యారు అని చీఫ్ కోచ్ పడాల అంజి తెలిపారు

### క్రీడా స్ఫూర్తితో విధి నిర్వహణలో
## సమస్యలు అధిగమించాలి

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి కందుల**

**రాజమండ్రి కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన ఎస్పీ 11జట్టు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రీడా స్ఫూర్తితో విధి నిర్వహణలో సమస్యలను అధిగమించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలోని క్రికెట్ గ్రౌండ్స్ లో బజాజ్ గ్లాడియేటర్స్ ఆద్వర్యంలో కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ, జయ కిషన్ ( జే.కే ),పర్యవేక్షణలో రాజమండ్రి కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం లో కార్పొరేట్ ఉద్యోగులు, గవర్నమెంట్ ఉద్యోగులను ఒక తాటిపైకి తీసుకువచ్చి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన బాలాజీ,జేకే లను అభినందించారు.పుట్టిన ఊరు పై ఉన్న మమకారంతో వారు క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నా రని అన్నారు.రాజకీయ నాయకులకు కూడా క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో మోడీ ప్రభుత్వం క్రీడలను అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలు రూపొందించింద ని అన్నారు. ప్రతి నియోజకవర్గం లో మినీ స్టేడియంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఇటీవల కాలంలో నిడదవోలు నియోజకవర్గం లో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాజమండ్రి కార్పొరేట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ, జేకేలు మరిన్ని క్రీడా టోర్నమెంట్లు నిర్వహించాలని ఆకాంక్షించారు.బిజెపి జాతీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చి గత కాలంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న బాలాజీ, జేకేలను అభినందించారు. సువిశాల మన భారతదేశ క్రీడలలో ఇతర దేశాలతో పోటీ పడలేకపోతుంద ని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయి నుంచి క్రీడలతో పాటు వ్యవసాయ రంగంలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.రెండు నెలల కాలంగా జరిగిన రాజముండ్రి కార్పొరేట్ క్రికెట్ టోర్నమెంట్లో 8 జట్లు పాల్గొన్నాయి. వీటిలో ఎస్పీ 11, కలెక్టర్ 11 జట్లు ఫైనల్స్ కు చేరుకున్నాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్పీ 11 జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 165 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టు కలెక్టర్ 11 పై విజయం సాధించింది. ఈ పోటీలలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా వెంకటేష్,బెస్ట్ బ్యాట్స్ మెన్ గా రవి,బెస్ట్ బౌలర్ గా సిఐ వెంకటేష్ ,నిలిచారు.విజేతలకు మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు వై. శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ తేజ,విన్నర్ జట్టు కెప్టెన్ సి ఐ వెంకటేష్,రన్నర్ జట్టు కెప్టెన్ బాపిరాజు,భాషా లిమ్రా,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఫ్రీ సీట్ల
## జీవోను అమలు చెయ్యాలి

**ఉచిత విద్య విదార్థుల తల్లిదండ్రుల సంఘం నాయకుల ఆందోళన**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఫ్రీ సీట్లు కేటాయింపు జీవో ను అమలు చేయాలని ఉచిత విద్య విదార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు కొమ్ము సత్తిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం రాజమహేంద్రవరం గోరక్షణ పేట కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు కొమ్ము సత్తిబాబు,కార్యదర్శి సుధీర్,అంబేద్కర్ లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు పార్లమెంటు లోను ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లు కేటాయించాలని జీవో విడుదల చేశారని కొన్ని రాష్ట్రాలలో ఈజీ ఓ అమలు జరుగుతుండగా మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి అడ్మిషన్లు స్పష్టత లేదని తెలిపారు డీఈవో లకు సీట్లు కేటాయింపులో తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయిస్తున్నప్పటికీ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. 24 జీవో ప్రకారం అమ్మ ఒడి పడే విద్యార్థులకు మినహాయింపు ఉందని స్కూల్స్ యాజమాన్యం అంటున్నారని పేర్కొన్నారు. ఆర్ టి ఈ 12(1)సీ 2024-25 జీవోను అమలు చేయాలని కోరుతూ ఇటీవల ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం నాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాయణకు,మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఆర్ టి ఈ 12 (1)సీ 2024-25, జీవోను సక్రమంగా అమలు జరిగేలా స్పష్టమైన విధానం రూపొందించాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నారాయణ, భాష్యం ఫ్యూచర్ కిడ్స్ వంటి స్కూల్స్ యాజమాన్యం జీవో నెంబర్ 24 రద్దు చేయబడిందని, విద్యార్థులు ఫీజు కట్టాల్సిందేనని తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని వీటిని అరికట్టాలని కోరారు. ప్రైవేట్ స్కూళ్లలో 25% ఫ్రీ సీట్లు కేటాయింపు కోసం ఏర్పాటు చేసిన ఆర్ టి ఈ 12(1)సీ 2024-25 గాను జీవోను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు చెందిన 60 వేల మంది విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టులో కొట్టేసిన 24 జి.ఓ ను ఇప్పటి ప్రభుత్వం పునరుద్ధించాలి, ఈ జీవనం వెంటనే అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఉచిత విద్య విదార్థుల తల్లిదండ్రుల సంఘం నాయకులు రవి ,రాజ్ కుమార్,దేవి,కరీముల్లా,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి ఎన్నికల హామీలకు కట్టుబడి ఉంది

**10 లక్షల కోట్లుతో వైయస్ఆర్‌సీపీ ఏపీకి అప్పుల భారం పెట్టింది.. సూర్యుడు పొద్దు పొడవకముందే పింఛన్లు అందిస్తున్నాం**

**దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ అందిస్తున్నాం.. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తాం : మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్డీయే కూటమి గత ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామన్నారు. మెయిన్ రోడ్డులోని హెూటల్ జగదీశ్వరిలో కూటమి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్లు అప్పుల భారం మిగిల్చిందన్నారు. గత పాలనలో అప్పుల భారం తప్పితే రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. సూర్యుడు పొద్దు పొడవ ముందే పింఛన్లు అందచేస్తున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన పెన్షన్‌ను ఒక్కసారిగా 1000 రూపాయిలు పెంచి ఇస్తున్నామన్నారు. గత జగన్ ప్రభుత్వం మాదిరి 1000 ఇస్తామని ఏడాదికి రూ. 250 చొప్పున తాము ఇవ్వలేదని గుర్తు చేశారు. గత పాలనలో ఒక కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కొత్త పింఛన్ల కోసం వెలాదిగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలెండర్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.తెల్లకార్డు, ఆధార్ కార్డు ఉన్నవారు పథకానికి అర్హులన్నారు.ఈ నెల 29వ తేదీన నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుందన్నారు. ఇంటికి గ్యాస్ సిలెండర్ వచ్చిన తరువాత యదావిధిగా డబ్బులు చెల్లించిన రెండు రోజుల్లో అర్హుల ఖాతాల్లోకి సబ్సిడీ సొమ్ము జమ అవుతుందన్నారు. ఇక ఈ పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించనున్నామని తెలిపారు. అక్టోబర్ 31 నుంచి మార్చి నెలాఖరులోగా ఒక సిలిండర్.. అలాగే 2025 ఏప్రిల్ 1 నుంచి జుల్కై వరకూ రెండో సిలిండర్.. జుల్కై నుంచి నవంబర్ వరకూ మూడో సిలిండర్ ఉచితంగా అందిస్తామన్నారు. ఉచిత గ్యాస్ సిలెండర్ పథకంలో ఏమైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చెయ్యాలని సూచించారు. ఆఫ్ లైన్‌లో కూడా ఇసుక తీసుకెళ్ళేలా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన మాటకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సోలార్ పవర్ అభివృద్ధి చేసుకోవడంతో కరెంట్ చార్జీలు అదుపులోకి వస్తాయన్నారు. 4 నెలలు అయినా కడప ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీ ముఖం చూశాడా..? అని విమర్శించారు. వాళ్ళా మమ్మిల్ని విమర్శించేందంటూ ధ్వజమెత్తారు. జగన్ చేసిన అన్యాయానికి అతని తల్లి, చెల్లి వాపోతున్నారని అన్నారు. మనం అడపడుచుని చాలా గౌరవంగా చూసుకుంటామని, తల్లి, చెల్లికి న్యాయం చెయ్యని జగన్ ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. నిర్మాణ రంగానికి, పేదవాడికి న్యాయం జరగడానికి ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాను యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం జరిగిందని, దానిలో భాగంగా ఈ నెల 26వ తేదీన తన పుట్టిన రోజు సందర్భంగా మెగా జాబ్ మేళా నిర్వహించామన్నా రు.దానికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. సుమారు 10 వేల మంది యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాకు హాజరయ్యారని వివరించారు. జాబ్ మేళా విజయవంతం చేసిన అందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు టీడీపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా,ఉప్పులూరి జానకి రామయ్య, తవ్వా రాజా, కిలపర్తి శ్రీనివాస్, మజ్జి రాంబాబు, కంటిపూడి శ్రీనివాస్, ద్వారా పార్వతి సుందరి, శెట్టి జగదీష్, మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, అడబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### మెరుగైన వైద్యం అందించడమే
## చంద్రబాబు లక్ష్యం

**48 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేసిన కొండబాబు**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 48 లక్షల రూపాయల చెక్ లను 18 కుటుంబాలకు శాసనసభ్యులు వనమాడి కొండబాబు గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, గత వైసిపి ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా విస్మరించి పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందని, అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం విద్యా వైద్య పై ప్రత్యేక దృష్టి సారించి పాలన చేస్తుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, మేడిశెట్టి ఈశ్వరరావు (చిన్ని) పసగడుగులు శేషగిరిరావు, పొంగా బుజ్జి, నీలకాయల సన్నీ, రిక్కా లక్ష్మి, అమలకంటి బలరాం, రెడ్డం సత్తిబాబు, తెప్పల రామలింగేశ్వరరావు, సతీష్, తాడిచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడల వల్లె శారీరక మానసిక
## ఉత్తేజం పొందుతారు






**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** మల్కిపురం అక్టోబర్ 28: క్రీడలు శారీరక మానసిక ఉత్తేజం పొందడంతోపా టుగా పోటీ తత్వాన్ని అలవర్చుకునేందుకు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ మరియు పాఠ శాల క్రీడా శాఖ సమాఖ్య అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పేరిట అండర్ 14, 17 బాల బాలికల బ్యాట్మెంటన్ టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ 2024-25 పోటీలను ఎంవీఎన్ జెఎస్ ఆర్ వి కే డిగ్రీ కళాశాల నందు శ్రీరామ బ్యాడ్మింటన్ అకాడమీ మలికిపురం వారి సౌజన్యంతో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాతీయ గేమ్ ఫెడరేషన్ జెండాను, స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ రాష్ట్ర గేమ్ ఫెడరేషన్ జెండాను, ఉప విద్యాశాఖ అధికారి సూర్యప్రకాశరావు జిల్లా గేమ్ ఫెడరేషన్ జెండాను ఆవి ష్కరించి క్రీడా పోటీలు ప్రారంభించారు. తోలుతగా క్రీడాజ్యోతి ర్యాలీని మల్కి పురం గాంధీ బొమ్మ సెంటర్ నుండి డిగ్రీ కళాశాల వరకు నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా మండలానికి 10 ఆట స్థలాలను గుర్తించి ఉపాధి హామీ అనుసంధానంతో జంగిల్ క్లియరెన్స్, ఆట స్థలాలు మట్టితో ఎత్తు పెంచే కార్య క్రమాలు చేపడతామ న్నారు పిల్లలకు మానసిక ఎదుగుదలతోపాటు శారీ రకంగాఎదిగేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. నిర్వాహకులు క్రీడాకారు లందరకు సమాన అవకా శాలు కల్పిస్తూ క్రీడా పోటీలు పారదర్శకంగా నిర్వహించా లని సూచించారు. క్రీడాకారు లతో క్రీడా వసతులు గురించి పోటీలు విది విధానాలు గురించి ఆరా తీశారు ము ఖ్యంగా తల్లి దండ్రులు పిల్లలను చదువు తోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిం చేందుకు ముం దుకు రావాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఎదు గుదలకు ఎంత దోహ దపడతాయన్నారు. క్రీడా ప్రతిభను వెలికి తీసే విధంగా జిల్లాలో ఉన్న క్రీడా ప్రాంగ ణాలను అభివృద్ధి చేసి క్రీడా కారులను అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగుతుం దని ఆయన తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను అంధి కుచ్చుకొని క్రీడాసక్తితో క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని ఆయన క్రీడా కారులకు సూచించారు క్రీడలు మనలోని చెడును బయటకు పంపి మంచిని పెంచేలా క్రీడలు మనల్ని నియంత్రిస్తాయని తెలిపారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థిని విద్యార్థులు శారీరక ఆకృతికి మానసిక ప్రశాంతతను కోల్పోతారని ఆయన సూచించారు. నాణ్యత ప్రమాణాలతో క్రీడా మైదా నాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియ జేశారు. ఉప విద్యాశాఖ అధికారి సూర్యప్రకాశ్రావు మాట్లా డుతూ 13 జిల్లాల నుండి 260 మంది క్రీడా కారులు పాల్గొన్నారని ప్రతి జిల్లా నుంచి నలుగురు కోచ్ లు రావడం జరిగిందని, సోమవారం క్యాంపైన్లు పోటీలు, మంగళవారం వ్యక్తిగత పోటీలు నిర్వ హించడం జరుగుతుం దన్నారు. చివరిగా ఈ పోటీలలో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన అండర్ 14 నుండి 5 బాల బాలి కలను, అండర్ 17 నుండి 5 బాల బాలికలను క్రీడాకా రులను ఎంపిక చేసి జాతీయ స్థాయి తేడా పోటీలకు పంపడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో పొండర్ రాంబాబు రాజు, దెందు లూరీ, రమేష్ రాజు, కళాశాల కరస్పాండెంట్ మంగిన వెంకట సత్యనా రాయణ మూర్తి, పాఠశా ల క్రీడా శాఖ కార్యదర్శి ఏవి శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీ అమలు కోరుతూ కలక్టరేట్ ధర్నా

**బకాయి 5 నెలల వేతనం చెల్లించాలని డిమాండ్**

**నవంబర్ 1, 2 తేదీలలో మండల దీక్షలకు సిద్ధపడుతున్న వాలంటీర్లు**







కాకినాడ, కలక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్

ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం సిఐటియు అనుబంధం పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం బాల చెరువు సెంటర్ వరకు ర్యాలీ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల మీనా గారికి అందించారు. ఈ ధర్నా సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వాలంటీర్ల యూనియన్ జిల్లా కో కన్వీనర్ ఇనకోటి వరుణ్ కుమార్, కునిరెడ్డి రవి మాట్లాడుతూ, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు వాలంటీర్లను రాజీనామా చేయొద్దని, మా ప్రభుత్వ అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తామని అలాగే పారితోషకాన్ని ఐదు వేల నుండి పదివేలకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తికావస్తున్నా నేటికీ ఒక్క రూపాయి వేతనం కూడా అందలేదని, తక్షణం బకాయి పెట్టిన ఐదు నెలల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లపై వైసీపీ ముద్రవేసి తొలగించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని ఉద్యోగ భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో కుటుంబానికి కొంతమేరైనా చేదోడుగా ఉంటుందనే ఉద్దేశంతోనే వాలంటీర్లుగా ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేశామని, కరోనా సమయంలో వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు గుర్తుచేసుకునైనా వ్యవస్థను కొనసాగించాలని కోరారు. నవంబర్ ఆరో తేదీన జరిగే క్యాబినెట్ మంత్రుల సమావేశంలో వాలంటీర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. నవంబర్ 1, 2 తేదీలలో మండల తాహసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన దీక్షలు చేస్తున్నామని ఉద్యమ కార్యచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, తొట్టిపూడి రాజా, మేడిశెట్టి వెంకటరమణ, నందేశ్వరరావు, వాలంటీర్ల సంఘం నాయకులు అడ్డాల ప్రకాష్, దాట్ల రమేష్, దుర్గాప్రసాద్, సతీష్, ప్రవీణ్, వరలక్ష్మి, పిల్లా భవాని, శ్రీదేవి, జాకబ్, నిమ్మన నాగలక్ష్మి, డి.గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల బరిలో శెట్టిబత్తుల...?

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రాడ్యుట్ ఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలోకి దిగేందుకు శెట్టిబత్తుల రాజబాబు ప్రయత్నం మొదలు పెట్టారు. గ్రాడ్యుట్ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచన వ్యక్తులు ఇప్పటి వరకు ఇటువంటి వీడియోలు విడుదల చేస్తున్నారు. అందులో భాగంగా రాజబాబు విడుదల చేసినట్లు తెలుస్తోంది. పేరాబత్తుల రాజశేఖర్ పై శెట్టిబత్తుల రాజబాబు అంటూ పోస్టింగ్‌లు పెడుతున్నారు. వైసీపీ అధిష్టానం ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



### కోనసీమ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా

## పెట్రోల్ లూజు అమ్మకాలు..పట్టించుకోని అధికారులు

**- యానం ప్రాంతం నుండి కోనసీమ జిల్లాకు డీజిల్ పెట్రోల్ సరఫరా..?**

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్రమ పెట్రోల్ డీజిల్ సరఫరా నిలిపివేయాలని కోరుతూ అమలాపురంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పెట్రోల్ బంకుల యజమానుల సమావేశం. కేంద్రపాలిత ప్రాంతమైన యానం లో పెట్రోల్ డీజిల్ రేటు తక్కువగా ఉండటంతో కొంతమంది దళారులు అక్కడనుండి తెచ్చి కోనసీమలో రహదారులు వెంబడి అమ్ముతున్నారు. పెట్రోల్ లూజు అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని పెట్రోల్ బంకుల యజమానులు అధికారులు కోరారు.

4



మంగళవారం 29/అక్టోబర్/2024
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### వైన్ షాప్‌ను ఇక్కడ నుండి

## వెంటనే తొలగించాలి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువు బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన వైన్ షాప్ ను తొలగించి వేరొక ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని అమలాపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రమా ఆమని ట్రేడర్స్, ఆమనీ ఆటో ఏజెన్సీస్ లో పని చేసే కార్మికులు నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం చేశారు. కామనగరువు బైపాస్ రోడ్ ఆనుకునే ఏర్పాటు చేసిన వైన్ షాప్ వల్ల ఆమని ఆటో ఏజెన్సీలో పని చేస్తున్న కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాగే పక్కనే గుడి ఉన్నందున భక్తులకు అసౌకర్యం కలగడమే కాకుండా దారిని వెళ్లే స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు... వైన్ షాప్ ఏర్పాటు వల్ల బైపాస్ రోడ్‌లో యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి వైన్ షాప్ ను వేరే ఒక చోటికి మార్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# కాకినాడలో ఎల్ఐసి ఏజెంట్ల దేశవ్యాప్త సమ్మె



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ స్థానిక మెయిన్ రోడ్ నందు గల ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు పబ్బినీడి ప్రసాద్ అధ్యక్షతన ఎల్ఐసి ఏజంట్ల మహా ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ దర్నలో పెద్ద ఎత్తున ఏజెంట్‌లు హాజరైనారు. సీనియర్ ఏజెంట్ జి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ 1956 నుంచీ మాకు అదే కమీషన్ ఇస్తున్నారని,పెంచాల్సిన సమయంలో తగ్గించిన తీరు చాల భాధాకరం అన్నారు.అధ్యక్షులు పబ్బినీడి ప్రసాద్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఏజెంట్ల ఆసోసియేషన్ ఎల్ఐఏ ఎఫ్ఐ చెప్పిన విధంగా ముందుకు సాగుతున్నామని, ఎల్ఐసి ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఉన్న 14 లక్షల ఎల్ఐసి ఏజెంట్లకు, కస్టమర్ లకూ తీవ్ర నష్టం కలుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం చేయడం చాల కష్టం అని చిన్న పాలసీలు కట్టే వారికి గొడ్డలి పెట్టు అనీ తెలిపారు. పాలసీదారుడు రెండవ సంవత్సరం దేవుని కట్టకపోతే లేదా సరెండర్ చేస్తే మొదటి సంవత్సరం ఏజెంట్కు పే చేసిన పే అవుట్ ను తిరిగి రికవరీ చేసే విధానం చాలా దారుణం అన్నారు.ప్రస్తుత పాలసీ దారుడు ఆర్థిక పరిస్థితులను బట్టి అతను కట్టడం జరుగుతుందని, అదేవిధంగా పేమెంట్ కట్టకపోతే మాదగ్గర రికవరీ చేయడం అనేది ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2047 కి అందరికీ బీమా అనే అనే లక్ష్యంగా పనిచేయాలని కోరారని,కానీ మినిమం భీమా రక్షణ రెండు లక్షలు చేయడం వలన గ్రామీణ ప్రాంతాల్లో పాలసీదారులు ప్రీమియం కట్టలేని పరిస్థితి ఉందని



తెలియజేసారు. ఈ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.వి.కృష్ణ మోహన్, కోశాధికారి కెవివిఎస్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ఫణి, వైస్ ప్రెసిడెంట్ టీ.వి నారాయణ, బండారు నాగేశ్వరావు, అచ్చిబాబు, పి ఎచ్ కె చౌదరి, వైవీస్ సతీష్, కెవివిఎస్ ప్రసాద్, పి.రామం, కె.సుధాకర్, రవికుమార్, సురేష్ పలువురు ఏజెంట్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఎల్ఐసి ఏజెంట్లు మహా ధర్నా

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్లు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రావులపాలెం బ్రాంచ్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పరిష్కరించిన యెడల మా ధర్నా కొనసాగుతుందని క్లా బ్లాక్ క్లాజ్ తొలగించాలని, పాత కమిషన్ పద్ధతి పునర్నిర్మించాలని, మినిమం సమ్ అష్యూడ్ ఒక లక్ష కొనసాగించాలని ,పెంచిన ప్రీమియం రేటు



తగ్గించాలని, పాలసీ దారుల ప్రవేశ వయసు 50 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ సెక్రెటరీ నాగబాబు, మరియు యూనియన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సంఘ సభ్యులుఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు



### ఫీల్డ్ అసిస్టెంట్ కేసులో ఉద్యమాన్ని

## తీవ్ర స్థాయికి తీసుకెళ్లిన దళిత నాయకులు

**- ముఖ్యపాత్ర పోషించిన బి ఎస్ పి కాకినాడ జిల్లా అధ్యక్షులు సుబ్బు భాయ్**
**- ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేసిన కరప పోలీసులు**

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** పెనుగుదురు గ్రామంలో జనసేన నాయకులు వేధింపులు తట్టుకోలేక సూసైడ్ చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ సునీతకి న్యాయం చేయాలంటూ ఈరోజు కరప పోలీస్‌స్టేషన్ దగ్గర బహుజన సమాజ్ పార్టీ మరియు దళిత సంఘాలు ప్రజా సంఘాలు కలిసి నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం స్పందించిన పోలీసులు బాధితురాలు సునీత ఇచ్చిన కంప్లైంట్ పై ఎఫ్ ఐ ఆర్ వేస్తామని చెప్పి కంప్లైంట్ తీసుకొని ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు సుబ్బు భాయ్ ముఖ్యపాత్ర పోషించగా, పీవీ.రావు మాల మహానాడు అధ్యక్షులు పండు అశోక్‌కుమార్ పాల్గొని దళిత మహిళలకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయకపోగా తప్పు చేసిన వారికి రాజకీయ పార్టీలు కొమ్ము కాయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో కరప మండలం జనరల్ సెక్రటరీ ప్రత్తిపాటీ బుల్లి రాజు, కడప మండలం అధ్యక్షులు రామకృష్ణ, మాతా అప్పారావు, వేలంగి సర్పంచ్ సవిలె రాజేష్,కరప మండల కమిటీ సభ్యులు, కాజులూరు మండల అధ్యక్షులు రాజేష్ శ్రీలంక, సర్పంచ్ బ్రహ్మాజీ యండమూరి, మాజీ సర్పంచ్ మారెళ్ళ రమణ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు దళిత ప్రజా చైతన్య అధ్యక్షులు బుంగ సతీష్, బిఎస్పి జనరల్ సెక్రెటరీ కండవల్లి లోవరాజు, పివి రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేగరాజు పాల్గొనగా, పెనుకుదురు గ్రామ ప్రజలు యువకులు మహిళలుతో పాటుగా ఫీల్డ్ అసిస్టెంట్ భర్త పులప కూర వీరబాబు పాల్గొనడం జరిగింది

### ఘనంగా తెదేపా మండల అధ్యక్షుడు

## దంతులూరి శీను రాజు పుట్టినరోజు వేడుకలు

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండల తెలుగుదేశం అధ్యక్షులు దంతులూరి శీను రాజు పుట్టినరోజు వేడుకలను అంబాజీపేట మండల తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. గన్నవరం నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంతులూరి శీను రాజుకి పుట్టినరోజు శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన వక్కలంక బుల్లియ్య ప్రత్యేకంగా తయారు చేయిం చిన దండను దంతులూరి శీను రాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, యడ్లపల్లి తుక్కీయ్య, అయినవిల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెర్త సత్తిబాబు, దంతులూరి శ్రీకాంత్ రాజు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

### పట్టభద్రులకు అవగాహన కల్పించడంలో దుసుకుపోతున్న

## ఇండిపెండెంట్ ఎమ్.ఎల్.సి.అభ్యర్థి గౌతమ్ కొల్లు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో ఉభయ గోదావరి జిల్లాలలో పట్టభద్రుల ఎమ్. ఎల్.సి. ఎలక్షన్ జరగనుంది. ఇందులో భాగం గా ప్రస్తుతం ఉన్న ఓట్లను అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చెయ్యడం జరిగింది, కొంత, కానీ రాష్ట్రములో ఉన్న పట్టభద్రులు చాలా మందికి ఈ విషయం చేర్చడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది అనే చెప్పాలి ఎందుకంటే ఇప్పటి వరకు కేవలం 41 వేల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి, దీనికి ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన గౌతమ్ కొల్లు పట్టభద్రుల లో అవగాహన కలిగించాలని వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేయడానికి అయన ప్రయత్నం అయన చేస్తున్నారు, అందులో భాగంగా సోషల్ మీడియాతో పాటు ఆటో కాంపెయిన్‌లో తనదైన శైలిలో దుసుకుపోతున్నారు. అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఎవరైనా ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించకపోతే తప్పకుండ రిజిస్ట్రేషన్ చేయించుకొని రాజ్యాంగం కల్పించిన ఏకైక హక్కు ఓటును మంచిని ఎన్నుకోవడంలో ఉపయోగించుకోవాలని పిలుపును ఇచ్చారు, అలాగే రిజిస్ట్రేషన్‌లో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే 9493674859 నెంబరుకు మీయొక్క డాక్యుమెంట్లు వాట్సాప్ చేసినచో మీ తరుపున ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని అలాగే ఈ ప్రక్రియకి డిగ్రీ లేదా సంబంధిత సర్టిఫికెట్, ఫోటో, ఆధార్ మరియు ఆధార్‌తో లింక్ అయినా ఫోన్ నెంబర్ ఉండాలని, అలాగే ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు ఒక ఓ . టి.పి.అవసరం అవుతుంది అని అది కూడా ఐదు అంకెలు ఉండి ఎమ్ . ఎల్.సి.ఓటు రిజిస్ట్రేషన్ అని మెసేజ్ వస్తేనే ఓ . టి పి షేర్ చెయ్యాలని మరెటువంటి విధంగా మెసేజ్ వచ్చిన దానిని వెంటనే డిలీట్ చెయ్యాలని కొన్ని జాగ్రత్తలు ప్రజలు పాటించాలి అని గౌతమ్ కొల్లు విజ్ఞప్తి చేసారు, అలాగే ప్రభుత్వం కూడా దీనికి సంబంధించి అవగాహన క్యాంపులు నిర్వహించాలని కోరారు.

### ఎల్ఐసి పాలసీలో తీసుకొచ్చిన మార్పులు

## వెంటనే ఉపసంహరించుకోవాలి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎల్ఐసి పాలసీలో అనేక రకాల మార్పుల వలన జీవిత బీమా సంస్థ పాలసీదారులకు ఏజెంట్లకు ఇబ్బందికర సమస్యలు ఉత్పన్నమయ్యాయని వెంటనే పాలసీదారులకు ఇబ్బందికర





మైన మార్పులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్ఐసి యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద కోనసీమ జిల్లాలో ఉన్న ఏజెంట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సర్వేశ్వరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచి పేరున్న జీవిత బీమా సంస్థ యొక్క పాలసీలకు ఏజెంట్లుగా కొత్త విధానం వలన ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీలు ఉండవని దీనివలన వ్యవసాయదారులకు చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని ప్రస్తుతం ఆ పాలసీని రెండు లక్షలకు పెంచారని దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు భారంగా మారింది అన్నారు. లక్ష రూపాయలు పాలసీ గ్రామీణ ప్రాంతంలో సులభతరంగా ఉండేదని దీని వలన ఇబ్బందులు ఏర్పడే సమస్యలు ఉత్పనవుతున్నాయన్నారు. పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేసి పాలసీదాలకు బోనస్ రేటు పెంచాలన్నారు. ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచి యధావిధిగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేశారు. 1950వ సంవత్సరంలో ఇచ్చిన కమిషన్ రేట్ పెంచాలన్నారు. తగ్గించిన పాలసీదారులు వయసు 50 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాలు పెంచాలని లక్ష రూపాయలుపాలసీ కొనసాగించాలని క్లైమ్యాడ్ ఆఫ్ కమిషన్ను తీసివేయాలని ఏజెంట్ పై గ్రేడ్ రిక్వెస్టింగ్ ఉండాలని పాలసీదారులకు బాండ్స్ రేట్ పెంచాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారిచ్చిన పిలుపు మేరకు గత 15 రోజులుగా అన్ని ఎల్ఐసి కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్నామని సోమవారం దేశవ్యాప్తంగా ఉన్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. దీనిపై ఐఆర్డీఏ వారు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకునే ఏజెంట్ యొక్క వృత్తిపై పడిన భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతవరకు ఉన్న ఎల్ఐసి ఆఫ్ ఇండియా సంస్థ యొక్క పేరు ప్రఖ్యాతలను పాడు చేసే విధంగా పై సంస్కరణలు ఉన్నాయని వెంటనే గవర్నమెంట్ వాటిని రద్దు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అక్టోబర్ 31 నుండి దీపం 2 పథకం ప్రారంభం

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 28: రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 31 నుండి దీపం 2 పథకం ప్రారంభం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పేర్కొ న్నారు సోమవారం సాయంత్రం పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి వీర పాండ్యన్ జిల్లా జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమం పై దిశ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూఈ పథకం ప్రకారం అక్టోబర్ 31 నుండి మార్చి నెలాఖరు వరకు సిలిండర్ బుక్ చేసుకునే వారికి సిలిండర్ ఉచితంగా వస్తుందని తెలియజేశారు. అయితే ముందుగా గ్యాస్ లబ్ధిదారులు డబ్బులు చెల్లించాలని తరువాత అతని బ్యాంక్ అకౌంట్ కి గ్యాస్ అమౌంట్ జమ అవుతుందని తెలి యజేశారు.ఏప్రిల్ నుండి తదుపరి మార్చి వరకు మూడు బ్లాకులలో మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వబడ తాయని తెలియజేశారు. దీనికోసం లబ్ధిదారుల వివరాలన్నీ కూడా గ్యాస్ కంపెనీల డేటా బేస్‌లో అప్డేట్ చేయడం జరిగిందన్నారు. అయితే ఎవరైతే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటారో ఆధార్ నెంబర్ కలిగి ఉంటారో అటువం టి గ్యాస్ కనెక్షన్ లబ్ధిదా రులకు ఈ యొక్కఈ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విధంగా పరిశీలించి జాబితా తయారు చేయబడి వివిధ ప్రభుత్వ శాఖల డేటాతో సరిపోల్చ బడిన వారు అన్ని విధాల విధాల అర్హులైన వారికి ఈ రాయితీ వర్తిస్తుంద న్నారు ఈనెల 29 నుండి ఐదు నెలల కాలం మధ్య లో ఎప్పుడైనా ఈ మొదటి ఉచిత సిలిండర్ పొందవచ్చు నని కాబట్టి ఎవ్వరూ తొందర పడవద్దని,ఎవరు మాకు రాలేదని నిరాశ పడవద్దని ఆమె స్పష్టం చేశారు వరుస క్రమంలో అందరికీ సిలిండర్ ముట్టిన 24 గంటల్లో డబ్బులు కూడా జమ కాపడతాయని ఆమె తెలిపారు ఆ విధంగా పడకపోతే సంబంధిత గ్యాస్ కంపెనీని సంప్రదించవచ్చునన్నారు అదేవిధంగా ఒకే కుటుంబంలో ఒక్క గ్యాస్ కనెక్షన్ కు మాత్రమే ఈ సౌకర్యం కల్పించబడింద న్నారు.. అందరూ సహనంతో సంయమనంతో ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె సూచించారు



## ఆధునిక వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతన్నలు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పిలుపునిచ్చారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి మంచి దిగుబడి సాధించిన రైతులు గోగుల లక్ష్మీనారాయణ, సంఘన ప్రభుజి, చిలకమర్తి ఆదినారా యణ, అడ్డాల త్రిమూర్తులు, రంది లక్ష్మయ్య, అల్లం బ్రహ్మంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి, జిల్లా వనరుల కేంద్రం డిడిఏబి హరి, ఏ డి ఏ వై వి గంగాధర్, ఎఫ్ టి సి ఏ ఈ డి సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ సాదె లోవరాజు, సర్పంచ్ పీతల నూకరాజు, రైతులు దనేకుల వీరభద్రరావు, బచ్చుల శివ, సాగి వెంకటరమణ వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ కార్యాలయం వద్ద ఎల్ ఐ సి ఏజెంట్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు సంఘం అధ్యక్షుడు కోరుకొండ నూకరాజు మాట్లాడుతూ గత 16 రోజులుగా అనేక విధాల నిరసన తెలుపుతున్న అధికారులు పట్టించుకోలేదన్నారు. ఎల్ఐసికి మూల స్తంభాలుగా ఉన్న కష్టమర్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొళ్ళ నాగేశ్వరరావు, సంఘం ఉపాధ్యక్షుడు టి పరదేశి రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి లక్ష్మణరావు, వెల్లంపల్లి సుబ్బారావు, పాండ్రంకి నూకరాజు, మాగంటి సూరిబాబు, రౌతు సహదేవుడు, గుసిడి నాగార్జున, గొర్రెల అర్జున్ నాయుడు, సూర్య ప్రకాష్, ఏజెంట్లు ఉన్నారు.



## కేబికే వ్యర్థాలతో ప్రజలకు అనారోగ్యం

**- దత్తత తీసుకొని గ్రామాలకు సౌకర్యాలు కల్పించాలి**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** పెద్దాపురం మండలంలోని చిన్న బ్రహ్మదేవంలో ఉన్న కేబికే బయోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్య వ్యర్థ జలాల వల్ల నీరు కలుషితమై మనుషులు అనారోగ్యాలకు, పశువులకు వ్యాధులు సోకుతున్నాయని దానిపై చర్యలు కోరుతూ సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతి పత్రం అందించింది. చిన బ్రహ్మదేవం గ్రామానికి చెందిన ఆచంట రాజన్న జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావుతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. కేబికే బయోటిక్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న కాలుష్య వ్యర్థాల వల్ల పొలాలు బీడు వారుతున్నాయని ఆ నీరు భూముల్లో ఇంకుపోవడం వల్ల ప్రజలు, పశువులు రోగాలకు గురవుతున్నారన్నారు. తక్షణమే ఆ ఫ్యాక్టరీ ఉన్న చిన బ్రహ్మదేవంతో పాటు వేట్లపాలెం, మేడపాడు గ్రామాలను దత్తత తీసుకొని తగు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ విషయంపై గత వారం గ్రీవెన్స్లో ఫిర్యాదు చేసినా స్పందన కరువైందని ఈ కాలుష్య ఫ్యాక్టరీపై సీఎం, డిప్యూటీ సీఎంలకు ఫిర్యాదు చేస్తామని రాజన్న, రాజేశ్వరరావు తెలిపారు.

## అగ్ని బాధితులకు సాయిప్రియా సేవా సమితి సాయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అచ్చింపేట పంచాయతీలో ఇటీవల ప్రమాద వశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకుల ఇల్లు పూర్తిగా కాలి పోయి సర్వం కోల్పోయిన చింతపల్లి గుర్రాజు, అప్పల కొండ దంపతులకు సాయిప్రియా సేవా సమితి ఆర్థిక ఇతోధికంగా వస్తు, నగదు సహాయం అందించింది. ఇటీవల ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలి ఆ ఘాతుకానికి ఆ దంపతుల తాటాకుల ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో కుటుంబ సభ్యులు అందరూ కట్టు బట్టలతో మిగిలారు. ఆ నిరుపేద కుటుంబీకుల దయనీయ పరిస్థితిని అచ్చంపేట గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పిఠాపురం శాసనసభ నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయి ప్రియా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ ఆ కుటుంబాన్ని సోమవారం ఉదయం పరామర్శించారు. తమ సాయి ప్రియా సేవా సమితి ద్వారా బాధితులకు అండగా ఉంటామని ఆ కుటుంబానికి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి నెలకు సరిపడా వంటింటికి అవసరమైన నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం, వంటనూనె, ఉప్పు, పప్పులు, పంచదార, చింతపండు వంటి కిరాణా సామాన్లను కొన్నింటిని, అలాగే వాటికి అదనంగా కొంత నగదును సాయిప్రియ సేవా సంస్థ తరపున విరాళపు సహాయంగా శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు గ్రామస్తులతో మాట్లాడుతూ... ఇటువంటి సామాజిక విపత్తులు, ప్రమాద ఘటనలు, ప్రకృతి విపత్తుల్లో బాదితులైన నిరుపేద కుటుంబీకులకు తమ సంస్థ తరపున ఇతోధికంగా సహాయం అందిస్తూ వస్తున్నామని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లోని బాదితుల సమాచారం, అవసరతల వివరాలను సకాలంలో తమ సంస్థకు అందించే సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యులు మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ పంపనబోయిన సత్యనారాయణ, కొల్లి సత్యనారాయణ, కురుందాసు తాతాజీ, మామిడి శ్రీను, బోట్టా అప్పల రాజు, కుండల సాయి, కొల్లి నానాజీ, బండి రాజులు, కుండల శ్రీను, పల్లా శ్రీనివాసు, జ్యోతుల సీతా రాంబాబు, కర్రి వినోద్ కూమార్, సఖినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఎంపీడిఓగా చైతన్య కళ్యాణ్




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండల అభివృద్ధి అధికారిగా చైతన్య కళ్యాణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఐ పోలవరం ఎంపీడీవోగా ఆరు నెలలు పని చేశారు. అక్కడి నుండి నేరుగా చింతూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ చింతూరు ఎంపీడీవోగా పని చేసిన రవికుమార్ తిరువూరు ఎంపీడీవో గా బదిలీ అయ్యారు, రవి కుమార్ బదిలీ అనంతరం చైతన్య కళ్యాన్ రావాడానికి కాస్త సమయం పట్టడంతో, మోతుగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుంపేనపల్లి మోహన్ (ఈఓపిఅర్డి) కొన్ని రోజుల పాటు చింతూరు ఇన్చార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 52 మంది ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చా రు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదు లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిం చి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## కరెంటు చార్జీలపై బరి తెగింపుగా
## కూటమి ప్రభుత్వం బాదుడు తగదు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పౌరసంక్షేమ సంఘం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని పెద్ద ఎత్తున ఉద్యమబాట పట్టించిన తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎన్‌డిఎ కూట మి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 4నెలల కాలంలోనే యూనిట్‌కు రూ. 1.21 పైసల వంతున విద్యుత్ చార్జీలు పెంచే చర్యలు వహించడం గత రెండేళ్ల కిందట జరిగిన వాడకానికి ఏర్పడిన అధికరేట్లు చూపిస్తూ పెనం మీద నుండి పొయ్యిలోకి పడదోసినట్టుగా విద్యుత్ వినియోగదారులను అవస్థలకు గురిచేయడం తగదన్నారు. కరెంట్ చార్జీలు పెరగకుండా వుండాలంటే జగన్ బాదుడే బాదుడు లేకుండా వుండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలను ప్రలోభపెట్టిన కూటమి ప్రభుత్వం ఉమ్మడి బాదుడు చేపట్టడం బరితెగింపు తంతుగా వుందన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కరెంట్ చార్జీలు అధికం కావడం వలన అన్ని ధరలు విపరీతం గా పెరిగి నిత్యావసర వస్తువులు సామాన్య మధ్యతరగతికి అందడం లేదన్నారు. చమురు వంట గ్యాస్ కరెంటు సరఫరా ధరలు నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వం వాటిమీద పులి మీద పుట్రలా స్వారీ చేయడం వలన గతంలో ఏ ప్రభుత్వం ఎదుర్కోనంతగా ప్రజల నుండి తీవ్ర ప్రజావ్యతిరేకత మూటకట్టుకోవడం ఖాయమన్నారు. ఏపీ విద్యుత్ వినియోగ దారుల నుండి కరెంట్ ఛార్జీల రూపంలో రూ. 6,072. 86 కోట్ల మేర వసూలు చేసేందుకు డిస్కంలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మంచి పరిణామం కాదన్నారు.

## కొలువుదీరిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా దాకారపు కృష్ణ, తుమ్మల సుబ్బు**



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో సోమవారం అట్టహసంగా నిర్వహించారు. ఇటీవల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో అధ్యక్షుడిగా దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా తుమ్మల సుబ్బు గౌరవ అధ్యక్షులుగా మానూరి గంగరాజు, ఎండి అధికార్,సివిఆర్ వాసు, ఉపాధ్యక్షులుగా ఎస్.మల్లిఖార్జునరావు, గునపర్తి అపురూప్, కోశాధికారిగా నక్కా నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శిగా సామన గణేష్,కార్యవర్గ సభ్యులుగా దాడిశెట్టి వీరబాబు,బోడసింగి నానాజీ,షేక్ సలీం,కీర్తి వివేక్,దాసరి కృపానందం,యనమల జ్యోతిబాబు,బూతుకూరి బాలకృష్ణ,తిరునగరి కృష్ణ,సోరపురెడ్డి పెద్ద,చంద్రాడ నాగేంద్రలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.సన్మానించారు.అనంతరం సమావేశంలో జర్నలిస్ట్ సంక్షేమం, అభివృద్ధి,విధి విధానాల రూపకల్పనపై సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

**- హాజరైన 60 మంది సభ్యులను పేరు పేరున పరిచయం చేసికున్న ఎమ్మెల్యే సత్యప్రభ**



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభను నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన మీడియా కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు 60 మందిని ఎమ్మెల్యే సత్యప్రభ పరిచయం చేసికున్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు ఆమెని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆమె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శి తుమ్మల సుబ్బులతో పాటు గౌరవ అధ్యక్షులు మానూరి గంగరాజు, సివిఆర్ వాసు, ఎండి అధికార్, ఉపాధ్యక్షులు గునపర్తి అపురూప్, ఎస్.మల్లిఖార్జునరావు, కోశాధికారి నక్కా నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి సామన గణేషుతో పాటు పలువురిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దాడిశెట్టి వీరబాబు, బోడసింగి నానాజీ,షేక్ సలీం,కీర్తి వివేక్, దాసరి కృపానందం, యనమల జ్యోతి బాబు, బూతుకూరి బాలకృష్ణ, తిరునగరి కృష్ణ, సోరపురెడ్డి పెదబాబులతో పాటు ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి,కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఆత్మహత్య

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేసి అనారోగ్యంతో పదవీ విరమణ పొందిన లింగంపర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ ఎల్‌వివి సత్యనారాయణ ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందిన సంస్థ నుండి రావలసిన డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలై జీవితంపై విరక్తి చెందిన సత్యనారాయణ ఆదివారం గడ్డి మందు తాగాడన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి కాకినాడ ఆస్పత్రి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సత్యనారాయణ మృతి చెందాడని ఆయన తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ భావన**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏసీపీ నాగశాస్త్రులు, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఏడీహెచ్ సిరిల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎంపీ తీరుకు వ్యతిరేకంగా
## ఎమ్మెల్యే అనుచరుల బైటాయింపు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో దీపావళి బాణాసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో కాకినాడ ఎంపీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే అనుచరుల మధ్య వివాదం రేగింది. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తీరుకు వ్యతిరేకంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అనుచరులు రోడ్డుకు అడ్డంగా పడుకుని నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఈ నిరసనలను ఎమ్మెల్యే అనుచరులు చేపట్టారు. ఈ సమస్యపై కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబును వివరణ కోరగా కాకినాడ పరిధిలో 128 దుకాణాలకు గాను 127 దుకాణాలకు కేటాయింపులు జరిగాయని వాటిలో ఒక్కదానికి మాత్రమే నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో అనుమతులు ఆపమన్నారు. ఆ దుకాణం కాకినాడ మెయిన్ రోడ్లో ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య, ఇరువైపులా దుకాణాలు ఉండటంతో అనుమతిని ఆపామన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని. చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ కమాండెంట్ %జూ%. దివాకర్, వారి సిబ్బంది, డిగ్రీ కళాశాల విద్యార్థులు, రక్తదానాన్ని చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అత్యవసర అవసరాల కోసం, సేకరించిన రక్తాన్ని నిల్వ చేయనున్నారు. రక్తాన్ని సేకరించినట్టు, ప్రధాన వైద్య అధికారి కోటిరెడ్డి తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు,పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోటీలను నిర్వహించి చేతులకు బహుమతులు అందజేశారు. చింతూరు సిఐ దుర్గాప్రసాద్ ఎస్సై రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న మాణిక్యం, తాసిల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ గారు ఈ రోడ్డుపై కాస్త కనికరించండి




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లా లంటే పట్ట పగలు చుక్కలు చూస్తున్నామన్న కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోరుకొండ తాసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లే మార్గంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వివిధ పత్రికలు ఘోషిస్తున్న, సార్ స్పందించకపోవడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కార్యాలయ ఇబ్బంది, సబ్ ట్రెజరీ ఉద్యోగులు, అనునిత్యం వివిధ పనుల కోసం రెండు కార్యాలయాలకు వెళ్లే ప్రజల అవస్థలు వర్ణాతీమని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ సార్ దృష్టి పెడితే ఒక రోజులో పూర్తయ్యే పనికి సార్ ఎం దుకు మీనామేషాలు లెక్క పెడుతున్నారన్నది పలువురికి అంతు చిక్కడం లేదంటున్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలో ద్వితీయస్థానం సాధించిన అంచురి

## - పలువురు అభినందనలు




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చెకుముకి ప్రతిభ పరీక్షలో చక్కటి ప్రతిబ కనబరిచి జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించినందుకు అంచురి నాగేశ్వర సాయి ప్రణవ్ ను జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు అభినందించారు. రాజమహేంద్రవరం శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదువుతున్న నాగేశ్వర సాయి ప్రణవ్. ఈ కార్యక్ర మంలో జన విజ్ఞాన వేదిక కార్యవర్గ సభ్యులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా లియాఫీ పిలుపు ఇచ్చిన కార్యాచరణలో భాగంగా

# కమీషన్ తగ్గింపు తగదు

## - నూతన పాలసీ విధానంపై ఎల్ ఐ సి ఏజంట్ల ధర్నా



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఏజంట్లకు కమీషన్ తగ్గించడం, అది కూడా ఆరేళ్లకు సర్దుబాటు చేయడం,పాలసీ దారులకు ప్రవేశ వయస్సు కుదించడం తక్షణం విరమిం చుకోవాలని ఎల్.ఐ.సి ఏజంట్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఉదయం రాజమండ్రి మెయిన్ బ్రాంచి దగ్గర ధర్నా నిర్వహించారు.అసోసియేషన్ రాజమండ్రి డివిజన్ పూర్వ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాసరావు,మెయిన్ బ్రాంచి పూర్వ అధ్యక్షులు పివిఎస్ కృష్ణారావు,మెయిన్ బ్రాంచ్ ప్రెసిడెంట్ గండిబోయిన శ్రీనివాస్, సెక్రటరీ పట్నాల శ్రీనివాస్, కోశాధికారి ముక్తవరపు సత్యసాయిబాబా,కమిటీ సభ్యులు తదితరుల ఆధ్వర్యం వహించారు.కమిషన్ తగ్గించడమే కాకుండా పాలసీ దారులు ఎప్పుడు తమ పాలసీ సరెండర్ చేస్తే, అప్పటివరకు ఆ పాలసీపై ఏజెంట్ కి వచ్చిన కమిషన్ ని సదరు ఏజంట్ నుంచి రికవరీ చేయాలనే క్లా బ్యాక్ నిబంధన వలన ఏజంట్లకు చాలా నష్టమని పేర్కొన్నారు.తక్షణం దీన్ని రద్దుచేసి,పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు.పేరయ్య శాస్త్రి, కొవ్వూరు నాగిరెడ్డి,పి.గంగాధర్, ప్రభాకర్,కళ్యాణ్ చక్రవర్తి,పి. హనుమంత రావు,పూర్ణచంద్ర రావు,రాజమండ్రి డివిజన్ అధ్యక్షుడు ఆర్. మాధవ రావు ఆధక్షతన ధర్నా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఏజెంట్లు పాల్గొన్నారు.

# 'ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్' 5కె రన్ ప్రారంభించిన ఓఎన్జిసి ఈ.డి శాంతన్ దాస్




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి ఓఎన్జిసి బేస్ కాంప్లెక్స్ వరకు 'ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ 5కె రన్ ను ఆదివారం నిర్వహించింది. ఈ 5కే రన్ ను




ఓఎన్జిసి ఈ.డి శాంతన్ దాస్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఫిట్‌నెస్‌పై అవ గాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయ త్నాలకు కొనసాగింపుగా, ఓఎన్‌జీసీ రాజమండ్రి అసెట్ 'మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్'కు మద్దతుగా ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఓఎన్‌జీసీ బేస్ కాంప్లెక్స్ వరకు 'ఫ్రీడమ్ రన్ 5.ఓ' నిర్వహించారు. ఓఎన్‌జిసి ఉద్యోగులు, కలెక్టివ్‌లు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, కెవి స్కూల్ పిల్లలు, కాలేజీ విద్యార్థులు దాదాపు 400 మంది 'ఫ్రీడమ్ రన్ 5.ఓ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి- అసెట్ మేనేజర్ శాంత నుదాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఫిట్‌నెస్ సంస్కృతి పెంపొందించే లక్ష్యంతో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ చొరవను 2020లో తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఊబకాయం, సోమరితనం, ఒత్తిడి,ఆందోళన , వివిధ రుగ్మతల నుండి "స్వేచ్ఛ" సాధించడానికి వ్యక్తులను శక్తి వంతం చేయడం లక్ష్యంగా 5కె రన్ తలపెట్టినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని కూడా ప్రోత్స హించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఓఎన్జిసి రాజమండ్రి అసెట్ తన ఉద్యోగుల ఫిట్‌నెస్, శ్రేయస్సు మాత్రమే కాకుండా పెద్ద కమ్యూనిటీ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు.దాని సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా, రాజమండ్రి అసెట్ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం లో,విద్యా సౌకర్యాలను నిర్మిం చడంలో, అభివృద్ధి చెందని ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు.ఈ ప్రయత్నాలన్నీ జీవన ప్రమాణాల ను పెంపొందించడం, వ్యక్తులను శక్తివంతం చేయడం, పరిశుభ్రమైన, ఆరోగ్య కరమైన, మరింత సమగ్ర సమాజాన్ని పెంపొం దించడం కోసం ఓఎన్జిసి అంకితభావంతో పనిచేస్తుందని వివరించారు.

# ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలి

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలి
## ఐటీడీఏ పీవో కు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసి జేఏసీ నాయకులు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని, జీఓ నెం.3 చట్టం చేయాలని,లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలని మొదలైన సమస్యలపై రంపచోడవరం ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు వినతి పత్రం అందజేశామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు (1) ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని,(2)జీఓ నెం.3 చట్టం చేయాలని లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలని (3) 2024 మెగా డీఎస్సీ లో ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని (4) పీసా గ్రామ సభ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని (5) దేవీ పట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని (6) దేవీ పట్నం మండలంలోని చిన్నారి గండి గ్రామం వరకు మూడు పూట్ల వచ్చే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని (7) కొండ పోడు పట్టాలు ఇచ్చిన వారికి భూములు రీ సర్వే చేసి అప్పగించాలని, దివ్యాంగులకు ఉచితంగా చేవి,కాళ్ళు మరియు ట్రై సైకిల్స్ మొదలైనవి పంపిణీ చేయాలని మొదలైన సమస్యల పై వినతి పత్రం అందజేశామని తెలిపారు.పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధలనకు లోబడి

# బాణసంచా తయారీ, విక్రయాలు చేయాలి

జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్

**బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి.**

**అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారు. ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారము భద్రత చర్యలు తీసు కుంటు న్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీ లించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అను గుణంగా మందు గుండు సామగ్రి తయారీ,నిల్వ గోడౌన్లు, దుకాణ దారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని అన్నారు.బాణసంచా విక్ర యాలు, నిల్వలు, తయారీ చేపట్టే వారు ఈ క్రింది ముఖ్య సూచనలు తప్పక పాటించాలి. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి. బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలి. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నిం టిని తప్పనిసరిగా పాటించాలి. దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతీ దుకాణం వద్ద ఫైర్ ఎక్స టింగిశేర్స్ (అగ్నిమాపక యంత్రాలు), తగినంత పొడి ఇసుక,కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి. మైనర్లను బాణ సంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టుకొనరాదు. లైసెన్సు కలిగివున్న విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపా రులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

అనుమతి పొందిన దుకాణ దారులు అధికారులు సూచి ంచిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలి. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా రహ స్యముగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని, నిల్వ ఉంచినట్లు గాని, విక్రయి స్తున్నట్లు గాని సమాచారం ఉన్నచో పోలీసు వారికి వెంటనే 112 కి డయల్ చేసి సమా చారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడును అని జిల్లా ఎస్పీ అన్నారు.

## రాజమండ్రి నగరపాలకసంస్థ పనితీరు పై

# ప్రజలు ఆగ్రహాం

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఆందోళన
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నాయకులు పెండ్యాల కామరాజు అవేదన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరం మురికి కూపంగా మారుతుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యక్రమంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు తీవ్ర ఆరోపణ చేసారు.రాజమండ్రి నగర పాలక సంస్థకు ఐ ఏ ఎస్ అధికారులు కమిషనర్లుగా వస్తున్నప్పటికి ఎందు చేతనో నగర అభివృద్ధి పైన, ప్రధానంగా పారిశుధ్యం , పరిశుభ్ర మైన త్రాగునీరు సరఫరా పైన దృష్టి సారించ లేకపోతున్నా రని,ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న సందర్భాల్లో ఈ అధికారులు అక్కడ స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నారని, రాజమండ్రి బదిలీపై వచ్చే సరికి వారి ఉత్సాహం నీరు గారుతుందని, అందుకు గల కారణాలు రాజమండ్రి వాసులకు అంతుపట్టడం అనితర సాధ్యంగా మారిందని, రాజమండ్రి లో ఎక్కడ బడితే అక్కడ గుంతలు త్రవ్వేసారని,నెలలు గడుస్తున్నా పనులు జాప్యంతో స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్రవ్వేసిన గుంటల్లో నీరు పేరుకు పోయి దుర్గంధం తో పాటుగా దోమలు విపరీతంగా పేరుకు పోయి నివాశితులను తీవ్ర మానసిక వేదనలకు గురి చేస్తున్నాయని , నగర పాలక సంస్థలో పారిశుధ్య విభాగం ఉందో లేదో నగర వాసులకు అర్థం కావటం లేదని , రోడ్లపైన ఎక్కడ బడితే అక్కడ చెత్త పేరుకు పోతుందని,పెరిగిన చెట్ల కొమ్మలను కొడుతున్నారు గాని ఆ కొట్టిన చెత్తను మాత్రం తీసుకెళ్లకుండా రోజుల తరబడి వదిలేస్తున్నారని,స్వచ్ఛ భారత్ పేరుతో ప్రారంభించిన మరుగుదొడ్లు నుండి కొన్ని ప్రాంతాల్లో మల ముత్రాలు నేరుగా రోడ్ల పైకి వస్తున్నాయని, ఆ విధంగా త్రాగునీరు గొట్టాల్లో కూడా కలిసి డైయేరియా, మలేరియా, డెంగ్యు వంటి ప్రమాద కరమైన అనారోగ్య సమస్యలతో రాజమండ్రి ప్రజలు బేంబేలెత్తి పోతున్నారని, రాజమండ్రి నగర పాలక సంస్థ పేరుతో ఉన్నటు వంటి బోర్డు తప్ప నగర వాసుల కు ఏ విధమైన మెరుగైన సేవలు ప్రజలకు దక్కటం లేదని, రాజమండ్రి నగర పాలక సంస్థ పనితీరు కన్నా చుట్టు ప్రక్కల గల చిన్న పంచాయతీల్లో కొంతమేరకు పారిశుధ్య సేవలు బేషుగ్గా వున్నాయని ,రాజమండ్రి వాసుల నుండి పన్నులు వసూలు చేయటం పైన వున్న శ్రద్ద మెరుగైన సేవలు అందించటంపై కనపరచక పోవటం రాజమండ్రి ప్రజల దురదృష్టం అని, అభివృద్ధిలో రాజమండ్రి స్థాయి పంచాయితీకి ఎక్కువ కార్పొరేషన్ కు తక్కువ అన్నట్టుగా రాజమండ్రి నగర పాలక సంస్థ సేవలు నగర వాసులను వెక్కిరిస్తున్నాయని , రాజమండ్రి భవిష్యత్ కు సంబంధించి ఎంతో అద్భుతమైన అవకాశలు,అర్హతలు ఉన్నప్పటికీ అధికారులు నగరానికి శాపంగా మారారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజమండ్రిలో పేరుకు మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రి వుందని , అందులో సేవలు మాత్రం సామాన్యులకు, నిరుపేదలకు అందటం లేదని ,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యనికి ప్రజలు భయపడుతూ భారమైనా ప్రైవేట్ ,కార్పొరేట్ వైద్యమే చేయించుకుంటున్నారని,రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి పెద్దలతో లాలూచి పడిన ప్రైవేట్,కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార వ్యూహం తో స్కానింగ్, ఎమ్ ఆర్ ఐ యంత్రాలు పనికి రాకుండా సాంకేతిక సమస్యలు సృష్టిస్తున్నారని, అవసరమైన రక్త పరిక్షలు,ఎక్సరేలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అమలు కావని, కాలం చెల్లిన మందులను రోగులకు ఇస్తు రోగి ఆరోగ్యం మరింతగా క్షీణ ధశ తీసుకెళు తున్నారని,వైద్యలు నిరంతరం అందుబాటులో ఉండరని , ప్రభుత్వ ఆసుపత్రిల్లో విధులు నిర్వహించే కొంతమంది వైద్యలకు ప్రైవేట్,కార్పొరేట్ ఆసుపత్రిల్లో



సేవల పట్ల చూపే శ్రద్ధ పేదల వైద్యం పై చూపక పోవటం బాదాకరమని,రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రోగికి రోగం నయం కాకపోవటంతో పాటుగా కొత్త కొత్త రోగాలు రోగిని వెంటాడుతున్నాయని,ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్యం రోగులను భయబ్రాంతులకు గురి చేస్తున్నదని,రోగికి వాడే దుప్పట్లు సైతం దుర్గంధం,మచ్చ మచ్చల మరకలు కారణంగా రోగులు తీవ్రమైన ఇక్కట్లతో సతమత మవుతున్నారని,కొన్ని పరిస్థితుల్లో విధ్యుత్ అంతరాయంతో రోగులు సమస్యలకు గురైతున్నారని , జనరేటర్ ఉన్నప్పటికీ నిరుపుయోగమేనని,ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టిక్ వార్డులలో రోగుల పరిస్థితులు వర్ణనాతీతమని,ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో వుండే విధంగాను,అన్ని విభాగాల స్కానింగ్, ఇతర యంత్రాలు, లేబరేటరీ సౌకర్యాలు రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం పై రోగులకు ఒక నమ్మకం కల్పించాలకి అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు కోరారు.సభకు అర్పిసి జిల్లా సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, దూడ్డే సురేష్, సుంకర వెంకట భాస్కర రంగారావు, గుడ్ల దుర్గా ప్రసాద్, ఆకుల మణికాంత్, వాడపల్లి జ్యోతిష్, బసా సోనియా తదితరులు పాల్గొన్నారు .


# ప్రజాసమస్యలపై బిజెపి వినతి స్పందించిన అధికారులు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 36వ వార్డుతో పాటు పలుచోట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించారు.ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా ఈమేరకు విజ్ఞప్తి చేసారు.బిజెపి మండల ప్రెసిడెంట్ తంగేళ్ల శ్రీనివాస్,జి ఎస్,గుమ్మడి శ్రీనివాస్,షేక్ అహ్మద్,వానపల్లి ఆనంద్,యానాపుఏసు తదితరులు కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కి వినతి పత్రం అందజేస్తూ,36 వ వార్డ్ 3వవీధి అయిన స్వతంత్ర పెట్రోల్ బంకు వీధి చివరన ఖాళీస్థలం స్థలంలో పాములు తిరుగుతున్నాయిని తెలిపారు. ఆ స్థలంలోనే చెత్తను డంపింగ్ చేయడం వలన దోమల బెడదతో పాటు దుర్గంధం వెలువడుతోంద ని వారు పేర్కొంటూ ప్రజలు దీనిపై ఆందోళన చెందుతున్నారని ప్రస్తావించారు. వీధుల్లో చిన్న చిన్న సందులలోకి చెత్త బండి రావటం లేదని ప్రజలు చెబుతున్నారని, అలాగే కుక్కల బెడద వలన చిత్త చెదారం నిల్వ ఉండటం వలన దుర్వాసన వస్తోందని ఆందోళన చెందుతున్నారని అర్జీలో పేర్కొన్నారు.ముఖ్యంగా కాల్వలను శుభ్రం చేయించాలని కోరారు. చెరుకూరి స్వర్ణాంజలి వెళ్ళే ప్రధాన రహదాల కూడలిపై నూతనంగా నిర్మించిన రోడ్డు కన్వర్టింగ్




సమానంగా లేక పోవడం వలన వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారని అర్జీలో ప్రస్తా వించారు. ముఖ్యం గా వీధి లైట్లు వెలగక పోవడం వలన కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. నేరుగా ప్రజలే ఈ సమస్యలను ప్రస్తావించి అధికార్లకు తెలియపరచమని కోరారని వారు పేర్కొన్నారు. తక్షణం ఈ సమస్యలను పరిష్కరి ంచాలని కోరారు. అలాగే వీధి లైట్లు వెలిగేలా చూడాలని కోరారు. ఈసమస్యలపై అధికారులు వెంటనే స్పందిం చడమే కాకుండా సదరు ప్రాంతాలకు వెళ్లి పరిశీలించడం పట్ల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## వివాహ రిసెప్షన్ కు హాజరైన మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** అనపర్తి మండలం అనపర్తి గ్రామానికి చెందిన మండ వెంకటరెడ్డి (శ్రీను) పావని దంపతుల కుమార్తె లక్ష్మి ప్రసన్న, రాయవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన సబ్బెళ్ళ వెంకటరెడ్డి శ్రీదేవి దంపతుల కుమారుడు అమరేంద్ర రెడ్డి వివాహ రిసెప్షన్ కు హాజరైన అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు. బలభద్రపురం M.S.R. కల్యాణమండపంలో జరిగిన వివాహ రిసెప్షన్ లో వధువు లక్ష్మి ప్రసన్న వరుడు అమరేంద్ర రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి.

## పెచ్చెట్టి ఏసుబాబు ఆత్మహత్య



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** కష్టమొచ్చిందా, బాధ వచ్చిందా , కుటుంబం సమస్యల దయచేసి దూరంగా ఎక్కడికైనా వెళ్లి బ్రతకండి కానీ ఆత్మహత్య చేసుకోవడం కుటుంబానికి తీరనిలోటు. ఆ ఒక్క క్షణం కుటుంబాన్ని గురించి ఆలోచించి మీరు వేరే రాష్ట్రానికి వెళ్లి బ్రతికి మళ్లీ మనసు మారిన తర్వాత రావచ్చు కానీ ఒక్కసారి ప్రాణం పోతే తిరిగి రాదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజవర్గం మల్కిపురం మండలం కత్తిమండ గ్రామానికి చెందిన పెచ్చెట్టి ఏసుబాబు (32) మృతదేహం లభ్యం పాలకొల్లు గవర్నమెంట్ హాస్పిటల్లో పోస్టుమార్టం జరిగింది అనంతరం సోంపల్లిలో అంత్యక్రియలు జరుగుతున్నాయి.







# నాలుగు డిపార్ట్మెంట్ ల అధికారులతో విచారణ కమిటీ



- బర్రే ఆనంద్ కుమార్ ఫిర్యాదుతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం
- పేదల పొట్ట కొట్టడం, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడం లక్ష్యంగా పనిచేసిన వారు జైలుకు వెళ్లాల్సిందేనా..??
- జక్కంపూడి రాజా,మాజీ కలెక్టర్ మాధవీలత,తదితర అధికారులు మెడకు బిగుస్తున్న ఉచ్చు
- అవినీతిపై తమ పోరాటం ఆగదన్న స్వతంత్ర జనతా పార్టీ చీఫ్ బర్రే ఆనంద్ కుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సంక్షేమ పథకాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు,కొందరు ప్రభుత్వ అధికారులు ఏకమై, ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతూ, సామాన్య ప్రజలను దోచుకున్న అంశాలపై, ఆధారాలతో సహా చేసిన ఫిర్యాదుకు ప్రభుత్వం కదిలి, నాలుగు డిపార్ట్మెంట్ల అధికారులతో విచారణ కమిటీని వేయడం "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" సాధించిన కీలక విజయంగా బర్రే ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" చీఫ్ బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, " నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని, గత నెలలో చేసిన ఫిర్యాదుకు సంబంధించిన వివరాలపై చర్చించారన్నారు. అనంతరం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ని సంప్రదించవలసినదిగా తెలిపారని, తర్వాత రెండు రోజుల్లోనే తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక లేఖ అందడం జరిగిందన్నారు. అందులో నాలుగు డిపార్ట్మెంట్ల అధికారులతో తమ ఫిర్యాదు పై విచారణ కమిటీని వేయడం జరిగిందని, ఈ కమిటీ నివేదిక ఆధారంగా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ ఎండార్స్మెంట్లో ఉందని తెలిపారు. ఒవిన్యూ డిపార్టుమెంటు నుంచి రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ అధికారి, పంచాయతీ డిపార్ట్మెంట్ నుంచి జిల్లా పంచాయతీ అధికారి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుంచి సూపరింటెండెంట్ ఇంజనీర్, మైన్స్ అండ్ జియాలజి డిపార్ట్మెంట్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ లను విచారణ కమిటీ గా ఏర్పాటు చేశారు.వీరంతా ఫిర్యాదు అంశాలపై జాయింట్ గా తనిఖీలు నిర్వహించి, విచారణ జరిపి ఒక నివేదికను ఏర్పాటు చేసి, ఆ యొక్క నివేదికను ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులకు అందించిన అనంతరం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొన బడతాయని ఎండార్స్మెంట్ తమకు పంపడం జరిగిందని అన్నారు. భూసేకరణలో భాగంగా భూమి కొనుగోలులో అవినీతి, నష్టపరిహారం చెల్లించడంలో కుల వివక్షత, కొండలు, మెట్టలు, చెరువులలో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు, ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ వెంచర్ల అభివృద్ధి వంటి మొత్తం ఆరు అంశాలతో ప్రభుత్వానికి, ఆధారాలతో సహా "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" చీఫ్ బర్రే ఆనంద్ కుమార్ ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పుడు ప్రస్తుతం ఈ అంశాల పైనే విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. తూర్పుగోదావరి జిల్లా పూర్వ కలెక్టర్ మాధవి లత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్,రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,రాజానగరం మండలం పూర్వ తాసిల్దార్ సీతా పవన్ కుమార్, ఈ నలుగురు ఏకమై కొనసాగింపు ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి, పేదల కడుపు కొట్టి చేసిన అవినీతి అక్రమాలపై తాము పూర్తి స్థాయి డాక్యుమెంటరీ ఆధారాలతో సహా ప్రభుత్వానికి నివేదించడం జరిగింది కనుక ఇప్పుడు ఏర్పాటు చేసిన కమిటీ కూడా సరైన నివేదికను అందించి నట్లయితే, పైన తెలిపిన నలుగురు, జైలు ఊసలు లెక్కపెట్టడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" నాయకులు, విస్సాకోటి శ్రీను, కొత్తపల్లి మహేష్ కుమార్, కాకి హనుమంతరావు, మార్టిన్, కొత్తపల్లి వెంకట్రావు, ఇజ్జిన రాంబాబు, దేగపాటి ప్రశాంత్ కుమార్, సైనం ప్రసాద్, బందిలి దుర్గాప్రసాద్,ఇజ్జిన వీర్రాజు, బరకటి నాగేశ్వరరావు, గుదె వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో సమానత్వం కోసం పి.డి.ఎస్.యు అలుపెరగని పోరాటం చేసింది

**అసమానతలు వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి- పిడిఎస్ యూ 50 వసంత మేఘగర్జన జాతియ సభలో వక్తలు పిలుపు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయస్ న్యూస్:** సమాజంలోని అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిడిఎఫ్ యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ పిలుపు ఇచ్చారు.పిడిఎఫ్ యూ 50 సంవత్సరాల సందర్భంగా రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాల్ లో పిడిఎస్ యూ 50 వసంత మేఘగర్జన జాతియసభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు, ఏకేవేన్ యూ ప్రొఫిసర్ త్యనారాయణ ,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పి.టాన్యా పాల్గొన్నారు. పీడీఎస్ యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది.ఈ సభలో వందలాది మంది విద్యార్థులతో అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన పిడిఎస్ 50 సంవత్సరాలు వసంత మేఘ గర్జన సభలో ప్రధానవక్తలుగా హాజరైన ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు మాట్లాడుతూ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం 70వ దశకంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమా నత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో






1974లో ఉస్మానియా యూని వర్సిటీ వేది కగా జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్, ప్రసాద్ ల నాయకత్వంలో ఏర్పడి దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకించి ప్రభుత్వాలను గద్దె దింపిన చరిత్ర ఈ రాష్ట్రంలో పీ డి ఎస్ యు కు మాత్రమే ఉందని అన్నారు. పేద, దళిత, గిరిజన వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్షిప్స్ పెంపు కొరకు రాజీలేని పోరాటాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించిన ఘనత పిడిఎస్ యూ సంఘానికి ఉందని అన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై అత్యాచారాలు, దాడులకు వ్యతిరేకంగా ప్రాణాలను ఎదురొడ్డి నిలబడ్డ సంస్థ పి డి ఎస్ యు. అని తెలిపారు.

ఈ సభలో పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు రఫీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకట రెడ్డి, జాతీయ నాయకులు ఇ.విజయ్ కన్నా, ఐఎఫ్టి యు జిల్లా నాయకులు చీకట్ల వెంకటే శ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ప్రకాష్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనసూయ, పిడిఎస్ యు జాతీయ నాయకులు యు.గనిరాజు, పిడిఎస్ యు పూర్వ్య విద్యార్థి వి.చిట్టిబాబు, ఐ.రవణ, పి ఓ డబ్ల్యు విజయ, ఐఎఫ్టియు రాజమండ్రి నాయకులు కె.సూరి బాబు, పిడిఎస్ యు నాయకులు కె.భాను ప్రసాద్, ఇల్లా చంద్రశేఖర్, ఏఐకెమ్ ఎస్ రాజశేఖర్, పిడిఎస్ యు రాష్ట్ర నాయకుడు రూపశంకర్, బి.సిద్దు, అరు ణోదయ కార్యదర్శి వి.భేమశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల కుటుంబ సభ్యులకు

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం







**కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో 22 రకాల స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన జిల్లా ఎస్పీ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ స్మారకోత్సవాలలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాజమహేంద్రవరం స్థానిక జాంపేట పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ మెగా మెడికల్ క్యాంపులో కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ సీఈవో, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్. ఎస్ రామరాజు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్, జాయింట్స్ ఆర్థోపెడిక్స్ సర్జన్ డాక్టర్ ఆనంద చౌదరి,క్యాన్సర్, యూరాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనిక్, కార్డియాలజీ,జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎం టరాలజీ, ఆంకాలజీ విభాగము లకు సంబంధించిన అత్యంత అనుభ వజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉండి పరీక్షలు నిర్వ హించి, వైద్యం అందించి, అవసరమగు వారికి ఉచి తంగా పలు రకాల మందులను పంపిణీ చేశారు.ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది అంతా తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని,తమ ప్రాణాలను కూడా పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే ఉద్యోగం పోలీసు ఉద్యోగం అని, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సమర్థవంతంగా నిర్వహించగల మని, అటువంటి ఉద్యోగం చేస్తున్న జిల్లా పోలీస్ సిబ్బంది ఆరోగ్యం కోసం ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించామని,ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్యాంపు మొత్తాన్ని నిర్వహించినటువంటి డాక్టర్ దీపక్ డి.ఎం.ఆర్ కు జిల్లా ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. జిల్లా శాంతి భద్రతలు, జిల్లా సిబ్బంది యొక్క సంక్షేమమే ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేస్తూ, ఈ మెగా మెడికల్ క్యాంపును ఆర్గనైజ్ చేసిన అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజుని,డి.ఎస్.పి(ఏ ఆర్)రవి కుమార్ ని, ఇన్స్పెక్టర్ (ఎస్ బి)అనసూరి శ్రీనివాసరావు ని, ఇతర అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### ఏడు దశాబ్దాలుగా పాడుతున్న

## జిత్ మోహన్ మిత్రకు ఘనంగా సత్కారం

**- ఆనంద్ ఈవెంట్స్ ఆధ్వర్యాన సినీ సంగీత విభావరి నిర్వహణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏడు దశాబ్దాలుగా జిత్ మోహన్ ఆర్కెస్ట్రా ద్వారా పాటలు పాడుతూ అలరిస్తున్న శ్రీపాద జిత్ మోహన్ మిత్ర నిండు నూరేళ్లు ఇలాగే పాడుతూ ఆనందింపజే యాలని పలు వురు ఆకాం క్షించారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద జిత్ మోహన్ మిత్ర కళా వేదికపై ఆదివారం సాయంత్రం ఆనంద్ ఈవెంట్స్ ఆధ్వర్యాన సినీ సంగీత విభా వరి నిర్వహించారు. అక్కినేని నాగేశ్వర రావు నటించిన చిత్రాల్లోని పాటలను ఔత్సాహిక గాయనీగాయకులు ఆలపిం చారు. అదే వేదికపై ఏ. ఎస్. ఆనంద్ ఆధ్వర్యాన ఘనంగా జిత్ ను సన్మానించారు. సర్వశ్రీ గుమ్మడి సమర్పణరావు, డాక్టర్ కంటే వీరన్న చౌదరి, డాక్టర్ వట్టి గంగాకిషోర్, సూరపురెడ్డి తాతారావు, పివిఎస్ కృష్ణారావు, వి జగపతి తదితరులు మాట్లాడుతూ 70ఏళ్లుగా పాటలు పాడుతున్న జిత్ మోహన్ మిత్ర లాంటి వ్యక్తి మరొకరు ఉండరని అన్నారు.

జిత్ మోహన్ మిత్ర స్పందిస్తూ ఆభగవంతుడి ఆశీస్సులతో జీవితాంతం పాటలు పడుతూనే ఉంటానని అన్నారు.

యువివి సత్యనారాయణ, ఎస్ కృష్ణారావు, పోస్టల్ ప్రసాద్, విశాఖకు చెందిన రవి, బొమ్మూరు పద్మజ, హేమాంబిక, తదితరులు గీతాలు ఆలపించారు.ఏ.ఎస్ ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సుక్కిరెడ్డి శ్రీనివాస్, పట్నాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రమట్టిపై మైనింగ్

## చార్జీ తగ్గించినా అధిక ధరలా..?

**- రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని**





**కడియపులంక, విశ్వం వాయిస్ న్యూస్:** కడియం నర్సరీలకు మట్టి సరఫరా చేసే వ్యాపారులు అవసరాన్ని అదునుగా చేసుకుని ధరలు పెంచితే ఊరుకునేది లేదని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు,నర్సరీ రైతు మార్గాని సత్యనారాయణ హెచ్చరించారు. రూ.10వేలు ఉండే ఎర్రమట్టిని అమాంతం రూ.15వేలు చేసిన విషయంపై తాము రాష్ట్ర మంత్రులు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని మైనింగ్ సెస్సు కింద వసూలు చేసే రుసుములో వెయ్యి రూపాయలు మట్టికి ప్రత్యేకంగా తగ్గించి తీసుకుంటు న్నారని మార్గాని పేర్కొన్నారు. అయినప్పటికీ నర్సరీ రైతులకు సరఫరా జరిగే మట్టి ధర ఏమాత్రం తగ్గకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీలకు పది నుంచి 12 వేల రూపాయలకే ఎర్రమట్టి సరఫరా జరిగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నర్సరీ రైతుల అవసరాన్ని బ్లాక్ మార్కెటుగా మార్చి ఇష్టానుసారం ధరలకు అమ్మితే అధికారుల ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చించారు.

ఇప్పుడున్న ధర నర్సరీల ఉనికికే ప్రమాదంగా మారిందని ఈ ధర తగ్గింపుకు ప్రత్యామ్నాయ ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉందని అసోసియేషన్ తో కలిపి సరైన నిర్ణయం తీసుకుంటామని మార్గాని పేర్కొన్నారు.

### ఓ.ఎన్.జి.సి డ్రైవర్లకు

## సంస్థ ఇస్తున్న ఫెయిర్ వెజ్ అమలు చేయ్యాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ డిమాండ్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలో ఓ.ఎన్.జి.సి బేస్ కాంప్లెక్స్ లొ పనిచేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్ల వేతన సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ డిమాండ్ చేశారు.ఓ. ఎన్. జి.సి కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బొమ్మూరు లోని ఓ.ఎన్.జి.సి బేస్ కాంప్లెక్స్ మెయిన్ గేటు ఎదుట కార్ డ్రైవర్లు సోమవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా టి.అరుణ్ మాట్లా డుతూ ఓ.ఎన్. జి.సి బేస్ కాంప్లెక్స్ లొ 350 మందికి పైగా కార్ డ్రైవర్లు కాంట్రాక్టు వర్కర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు యాజమాన్యం ఒప్పంద నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. సెంట్రల్ లేబర్ డిపార్ట్మెంట్ నిర్దేశించిన కనీస వేతనంతో పాటు అదనంగా 35 శాతం ఫెయిర్ వేజ్ ఇవ్వాలని దీనికి అంగీకరించిన వారే టెండర్లు వేసేందుకు అనుమతి ఉన్నదని గుర్తు చేశారు. రెండేళ్ల క్రితం వరకూ నెలకు రూ.22 వేల నుంచి రూ25వేలు వేతనం తీసుకునే వారని తెలిపారు. కొత్త కాంట్రాక్టరు గత 2 సంవత్సరాలు గా కేవలం నెలకు రూ.14 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. ఫెయిర్ వేజ్ని దోపిడీ చేసి కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారని అన్నారు. పలు మార్లు డ్రైవర్లు మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు. గుర్తింపు సంఘం కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని డ్రైవర్లకు కనీసం వేతనంతో పాటు ఫెయిర్ వెజ్ చెల్లిం చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్ర మంలో టాక్సీ ఓనర్స్ & డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముచ్చకర్ల సత్య నారాయణ, రాష్ట్ర కోశాధికారి దొమ్మటి. సోమశంకర్, ఎ.వి.వి. సత్యనారాయణ లు ఒ.ఎన్.జి.సి. డ్రైవర్స్ చేస్తున్న నీరసనకు సంఘీభావం ప్రక టించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు ఎస్.ఎస్. మూర్తి,జిల్లా కోశా ధికారి కె.ఎస్.వి. రామ చంద్రరావు, జిల్లా కార్య దర్శి బి.పూర్ణి మరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, ఒ.ఎన్.జి.సి. కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎం.అప్పారావు, ఎన్.త్రి నాద్, పి.కృష్ణ, ఎన్.బాబురావు, టి.రాజా కిషోర్, ఎస్కె.రెహ్మాన్, రమేష్, ఎండ్.అలీ,ఎ.వి. అప్పారావు, జి.రామ కృష్ణ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

# సినీ వాయిస్

## ఈషా గుప్తా కిల్లర్ అవతార్ వైరల్



ఫ్యాషనిస్టా ఈషా గుప్తా తాజా ఫోటోషూట్ యువతరంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ భామ లేటెస్టుగా స్టన్నింగ్ అవతార్‌తో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. కిల్లర్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు పెంచడం ఈ భామకు కొత్తేమీ కాదు కానీ, ఈసారి ఫోటోగ్రాఫ్ కొన్ని కారణాలతో విమర్శలకు తావిచ్చింది. బాలీవుడ్ నటి కం మోడల్ ఈషా గుప్తా తనదైన స్టైల్, గ్లామర్‌ని ఎలివేట్ చేసినా కానీ ఇది ఒక హోటల్ ప్రచారం కోసం చేసిన ఫోటోషూట్ కావడంతో కొన్ని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుబాయ్‌లోని ఆకాశహర్మ్యాల నడుమ ఒక హోటల్ ప్రమోషన్ కోసం ఇషాజీ ఇచ్చిన ఫోజ్ వెబ్ లో కొందరిని ఆకట్టుకోలేదు. వైట్ అండ్ వైట్ డిజైనర్ లుక్ లో కనిపించిన ఇషా లైట్ మేకప్ ఓపెన్ హెయిర్ తో కనిపించింది. దూరంగా ప్రయివేట్ హోటల్ పేరు ఈ ఫోటోగ్రాఫ్ లో హైలైట్ గా కనిపిస్తోంది. నిజానికి ఇషా లుక్.. స్టైలిష్ పోజులను కుర్రకారు మెచ్చుకున్నా, మరీ ఈ రేంజులో హోటల్‌కి ప్రమోషన్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అసలు ఆ హోటల్ లాంచింగ్‌కి ఈ ఫోజ్‌కి సంబంధం ఏమైనా ఉందా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.


## స్నేహితుడి కోసమా? శాశ్వతంగానా?





సీనియర్ నటుడు నరేష్ కుమారుడు నవీన్ విజయ్ కృష్ణ సుపరిచితుడే. విజయ నిర్మల మనవడిగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన నవీన్ నందిని నర్సింగ్ హోమ్ ఊరంతా అనుకుంటారు లాంటి సినిమాలు చేసాడు. దీంతో నవీన్ నటుడిగా సినిమా కెరీర్‌ని ఎంచుకుని ముందుకెళ్తున్నాడని భావించారంతా. కానీ నటుడిగా నవీన్ బిజీ కాలేదు. ఆ తర్వాత కొంత కాలానికి నవీన్ లుక్‌లోనూ చాలా మార్పులొచ్చాయి. సరిగ్గా ఇదే సమయంలో సోల్ ఆఫ్ సత్య అనే ఫీచర్ ఫిల్మ్‌తో దర్శకుడిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇందులో తన స్నేహితుడు సాయితేజ్ నటించాడు. దీంతో నవీన్ కెరీర్‌లో ఇది కొత్త టర్నింగ్‌గా అప్పట్లో హైలైట్ అయింది. అయితే ఇప్పుడు అదే స్నేహితు కోసం నవీన్ మంచి ఎడిటర్ కాబోతున్నాడు. సాయి తేజ్ హీరోగా ఎస్‌డీటీ - 18 చిత్రానికి నవీన్ ఎడిటర్‌గా మారాడు. రోహిత్ కె.పి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రానికి నవీన్ ఎడిటర్‌గా ఆన్‌బోర్డ్ కావడంపై హీరో సాయి దుర్గా తేజ్ ట్విట్టర్ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. నా సోదరుడు, నా స్నేహితుడు నాకెరీర్‌లో అత్యంత కీలకంగా భావిస్తున్న నా ఎస్‌డీటీ -18 చిత్రానికి జాయిన్ కావడం ఆనందంగా ఉంది. నా కోసం ఎప్పుడూ ఓ పిలుపు దూరంలోనే ఉండే ఇలాంటి స్నేహితుడు నా కోసం ఏమైనా చేస్తాడని మరోసారి ప్రూవ్ చేశాడు అని రాసుకొచ్చారు. నవీన్ తొలి సినిమాతోనే స్కిల్ ఉన్న నటుడిగా నిరూపించుకున్నాడు. మంచి నటుడవుతాడని భావించారు. కానీ నటుడు కంటే నవీన్ మంచి ఎడిటర్. ఆ విషయంలో సూపర్ స్టార్ మహేష్ చేతనే ప్రశంసలు అందుకున్నాడు. మరిప్పుడు నవీన్ కెరీన్‌ని పూర్తి స్థాయిలో ఎడిటర్‌గా కొనసాగిస్తాడా? లేక ఆ ఎడిటింగ్ ట్యాలెంట్ అన్నది కేవలం స్నేహితుడి సినిమా వరకే పరిమితం చేస్తాడా? అన్నది చూడాలి.

## రాజమౌళి అక్కడ బిజీగా ఉన్నారా?



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్‌బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో రానున్న మూవీ కోసం సినీ ప్రియులు ఎంతగా ఎదురు చూస్తున్నారో చెప్పాల్సిన అవసరం లేదు. ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే ఆడియన్స్‌లో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. దీంతో ఎస్ఎస్ఎంబి 29 ప్రాజెక్టుకు సంబంధించిన ఏ చిన్న వార్త అయినా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. అదే సమయంలో మేకర్స్ నుంచి ఒక్క అప్డేట్ అయినా వస్తుందా అని ఫ్యాన్స్ వేయి కళ్లతో వెయిట్ చేస్తున్నారు. మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా ఆగస్టు 9వ తేదీన అప్డేట్ వస్తుందేమో అని అంతా ఎదురుచూశారు. కానీ ఎలాంటి అప్డేట్ రాకపోయినప్పటికీ నిరాశ వ్యక్తం చేశారు. అదే సమయంలో రాజమౌళి కుమారుడు కార్తికేయ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ఆసక్తిని రేపుతున్నాయి. రాజమౌళితో ఫారెస్ట్ మధ్యలో జీప్‌లో కూర్చుని ప్రయాణం చేస్తున్న వీడియోను రీసెంట్‌గా పోస్ట్ చేశారు. మహేష్‌బాబు టక్కరిదొంగ సినిమాలోని నలుగురికి నచ్చినది నాకసలే నచ్చదురో సాంగ్‌ను వింటూ జర్నీ చేశారు. ఇప్పుడు మరిన్ని ఇంట్రెస్టింగ్ పిక్స్‌ను పోస్ట్ చేశారు కార్తికేయ. అందులో రాజమౌళి, కార్తికేయ జంగిల్ సఫారీ చేస్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం కార్తికేయ పోస్ట్ చేసిన పిక్స్.. తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే రాజమౌళి అండ్ కో.. ఇప్పుడు సౌతాఫ్రికా విజిట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఎస్ఎంబి 29 ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ అడ్వెంచర్ యాక్షన్ మూవీ కావడంతో.. షూటింగ్ లొకేషన్స్‌ను సెర్చ్ చేసే పనిలో ఉన్నట్లు క్లియర్‌గా అర్థమవుతుంది. రెక్కీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. మునుపెన్న డూ చూడని విధంగా అదిరిపోయే లొకేషన్స్‌లో రాజమౌళి సినిమాను షూట్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే ఇప్పుడు ఆఫ్రికా వెళ్లారని సమాచారం. రియల్ లొకేషన్స్‌లోనే ఎక్కువ భాగం షూట్ చేయబోతున్నట్లు టాక్.

## వధూవరులను ఆశీర్వదించిన బి.జె.పి.నాయకులు యాళ్ళ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అరవ సత్యం గారు కుమారుడు వివాహం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్.

## ఉచిత గ్యాస్ సరఫరా పట్ల హర్షం. వ్యక్తం భాజపా నేత యాళ్ల

### దీపావళి నుంచి ఉచిత సిలిండర్ డెలివరీ

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్



సూపర్ సిక్స్?లో భాగంగా ఎన్ డీ ఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటని అమలుచేస్తూ ప్రజారంజక పాలన అందిస్తుందని భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు యాళ్ల వెంకట రామ మోహన్ రావు దోరబాబు హర్షం వ్యక్తం చేసారు. దీపావళి కానుకుగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం . ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్?లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 29నే గ్యాస్ బుక్ చేసుకోవచ్చన్నారు. అక్టోబర్ 31 డెలివరీ రోజుగా పెట్టుకొని మొదటి ఉచిత సిలిండర్ మార్చి 31 వరకూ ఎప్పుడైనా పొందవచ్చని వెల్లడించారు. 29వ తేదీన ఉదయం 10 గంటల నుంచి బుకింగ్స్ ప్రారంభం అవుతాయని తెలిపారు.

## అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించండి

### - అధికారులకు ఆదేశం - జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సత్వరమే తగు పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికా రులు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కే మాధవి, అర్జీదారుల నుండి 41 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీకోసం) కార్యక్రమం ద్వారా అర్జీల పరిష్కార సరళిని మెరు గుపరచాలని సూచిం చారు. గడువు దాటిన అర్జీలు లేకుండా నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రతి డివిజనల్ అధికారి తమ లాగిన్ కు వచ్చిన అర్జీల పరిష్కార దిశగా ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. అర్జీదారుని సంతృప్తి ధ్యేయంగా అర్జీలు పరిష్కరించాలన్నారు. అందిన అర్జీలలో కొన్నింటికి అందుబా టులో ఉన్న డివిజనల్ అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపారు. మిగిలిన



అర్జీలను సం బంధిత అధికారులకు ఆన్లైన్ ద్వారా సమర్పిం చడం జరుగుతుందన్నా రు ఒకసారి సమర్పించిన అర్జీ మరలా అదే అంశంపై పునరావృతం కాకుం డావ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వేదిక కార్యక్రమ నిర్వ హణ ద్వారా అర్జీలు పరి ష్కారం అవుతాయనే నమ్మకాన్ని అర్జీదారులలో పెంపొందించే దిశగా అధి కారులు అంకితభావం జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో బాలాజీ, తాసిల్దార్ శ్రీనివాస రావు వివిధ శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్స్.. వీడియో గ్రాఫర్స్ సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ది అమలాపురం ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్స్ & వీడియోగ్రాఫర్స్ అమలాపురం తమ సభ్యుల కొరకు ఆన్లైన్ అటెండెన్స్ ను ప్రారంభించింది. సోమవారం నూతన కార్యవర్గంతో జరిగిన మొదటి సమావేశం లో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గెడ్డం సురేష్ కుమార్ అమలాపురం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చెల్లుబోయిన రమేష్ (బాబి )దీనిని ప్రారంభించారు. ప్రతి నెల జరిగే అమావాస్య మీటింగ్ లకు వచ్చే సభ్యులు ఆన్లైన్ లో అటెండెన్స్ తీసుకోడం జరుతుంది. 3 కన్నా ఎక్కువ సార్లు మీటింగ్ కు రాని సభ్యులు ఆటోమేటిక్ గా డిలీట్ చేయ బడతారు. తిరిగి కొత్త అసోసియేషన్ తీసుకొని నిబంధనలకు లోబడి చేరవలిసి ఉంటుంది. సభ్యులు యూనియన్ లో ఉన్నారా లేదా అనేది ప్రతిఒక్కరూ ఆన్లైన్ లో తెలుసుకోవచ్చు అని తెలియజేశారు. ఇది అన్ని అసోసియేషన్ లకు ఉపయోగం అని అన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా అధ్యక్షులు గడ్డం సురేష్ కుమార్ జిల్లా సెక్రటరీ దొరబాబు, పి.అర్.ఒ.సత్యప్రసాద్, అమలాపురం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కట్టమూరు కృష్ణ, గౌరవ సలహాదారులు ఈసుకోనా గురు, అధ్యక్షులు రమేష్ (బాబీ), సెక్రటరీ రెడ్డి శ్రీనివాస్ ,వైస్ ప్రెసిడెంట్ శివ జాయింట్ ప్రెసిడెంట్ రమేష్, జాయింట్ సెక్రెటరీ శివకృష్ణ, ట్రెజరర్. కోటి, మణికంఠ ల్యాబ్ ధనరాజు, ఆల్ఫా ల్యాబ్ రాజు, అసోసియేషన్ నూతన కార్యవర్గం, మాజీ కార్యవర్గ సభ్యులు, మరియు ఫోటోగ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో జనసేనలో 20 కుటుంబాలు చేరిక

### - జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ సమక్షంలో



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని కన్నాయిగూడెం పంచాయతీ సత్యనారాయణపురం గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి 20 గిరిజన కుటుంబాలు జనసేన యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, ఉపాధ్యక్షులు గోవింద్ వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ఒక నీతి నిజాయితీ గల నాయకుడికి మనం కూడా అండగా ఉండాలని ప్రజానీకం మొత్తం భావిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెను బల్లి వెంకటేశ్వర్లు, పెనుబల్లి ముత్తయ్య, పెనుబల్లి వెంకటేశ్వర్లు, పెనుబల్లి శ్రీను, సరియం భాస్కర్, మీడియం బాబురావు, వర్ష సురేష్, కుంజా వెంకటేష్, పెనుబల్లి భాస్కర్, పెనుబల్లి చందు, పద్దం చందు, బత్తుల నాగరాజు, జనసేన పార్టీ నాయకురాలు సత్యనారాయణమ్మ, యూత్ కార్యదర్శి కుంజ అర్జున్, కొమ్ము మహేష్, కొమ్ము వినయ్, ఎస్కే సాయి, దేగల రాఘవులు, కాకటి శశాంక్, నవీన్ , జలకం శ్రీను, తోట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటన



డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం డోర్ నంబర్ 10-46 అల్లవరం పొలం, అల్లవరం గ్రామ కపురస్తులు కాంద్రేగుల కృష్ణ మూర్తి s/o నరసింహులు గారి కుమారుడు కాంద్రేగుల వెంకటేశ్వర రావు వ్రాయించి ఇచ్చిన ప్రకటన నా తండ్రి కాంద్రేగుల కృష్ణ మూర్తి s/o నరసింహులు గారు అల్లవరం పొలం అల్లవరం గ్రామంలో మా ఇంటి దగ్గర ది.14-06-2023 సం. రం.లో మరణించినారు. వీరి మరణం నమోదు కాబడలేదు . ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజుల లో తెలియజేయగలరు.

**ఇట్లు**
**కాంద్రేగుల వెంకటేశ్వర రావు**
**డోర్ నెం. 10-46, అల్లవరం పొలం, అల్లవరం**
**అల్లవరం మండలం, సెల్: 97056 39292**

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com